కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 26, మే 2026 | 16 పేజీలు



## మహిళల అభివృద్ధితో కుటుంబాలు అభివృద్ధి



2లో

# శాతవాహన "పరీక్షల" గుట్టురట్టు



**పరీక్ష కేంద్రం ఒకచోట... రాసేది మరోచోట...?**



*పరీక్ష కేంద్రాల్లో సిట్ ఖాళీ..*

*హాజరు మాత్రం ఫుల్...?*

*ప్రశ్నార్థకంగా విశ్వసనీయత...!*

*ఉన్నత విద్యామండలి స్పందించేనా...?*

*మరిన్ని వివరాలు పార్ట్ 2లో...*

2లో

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: నువ్వక్కడ... నేనిక్కడ.... అనే గేయాన్ని గుర్తుచేసేలా ఉన్న సంఘటన ఒకటి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది... విద్యాభాగానికి తలమానికంగా నిలవాల్సిన శాతవాహన యూనివర్సిటీ ప్రతిష్ట, పరీక్షల నిర్వహణలో జరుగుతున్న అక్రమాలతో మసక బారుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఉమ్మడి కరీంనగర్ జిల్లా యూనివర్సిటీ పరిధిలోని కొన్ని ప్రైవేట్ కళాశాలల పరీక్షా కేంద్రాలు అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. డిగ్రీ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులు లేకుండానే పరీక్షలు రాయడం, డీఫాంలో(హాజరు పట్టిక) మాత్రం సంతకాలు పడిపోతుండటం ఆ విద్యా వ్యవస్థలోని లొసుగులకు అద్దం పడుతోంది. ఈ తతంగం అంతా ఇన్విజిలేషన్ అధికారుల కళ్లముందే జరుగుతున్నా, వారు చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక పెద్ద ఎత్తున "అవినీతి హస్తం" దాగి ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## కేంద్రం అసమర్థతతోనే ధాన్యం కొనుగోలులో జాప్యం

16లో

**బిజెపి పాలనలో రైతులు ప్రజలు తీవ్ర అవస్థలు**

**పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి**













## చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం.. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు..

**కలెక్టర్ చిత్ర మిశ్రా**

16లో

## సెలవుల్లోనూ సృజనల సందడి :

### కమలాపూర్‌లో ఘనంగా సమ్మర్ క్యాంప్ ముగింపు..

కమలాపూర్: ప్రభాత వార్త..

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు పీఎం శ్రీ టీజీ మోడల్ స్కూల్, కమలాపూర్ వేదికగా ఈ నెల 11 నుంచి 25 వరకు నిర్వహించిన 15 రోజుల సమ్మర్ స్పెషల్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ఈ శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు.

**నిపుణులతో ప్రత్యేక శిక్షణ:**

ఈ క్యాంపులో వివిధ రంగాల నిపుణులు విద్యార్థులకు విలువైన శిక్షణ అందించారు. హనుమకొండ రిషి చిత్రకళా అకాడమీకి చెందిన రజనీకాంత్ డ్రాయింగ్‌లో, ఎంజేపీ డాన్స్ టీచర్ శరత్ క్లాసికల్ డాన్స్‌లో, ఎం. త్రివేణి సంగీతంలో మెళకువలు నేర్పించారు. ధర్మసాగర్ ఎస్‌జీటీ శ్రీనివాస్ లైఫ్ స్కిల్స్‌పై మోటివేషన్ క్లాసులు నిర్వహించగా, రోబోకులం ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు డ్రోన్ పనిచేసే విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు. అలాగే జె. అపర్ణ ఆర్ట్ !! క్రాఫ్ట్, క్లాత్ డిజైనింగ్‌లో, పీడీ రాజు క్రీడలు, ఆటలపై, యోగా టీచర్ రాజు యోగాసనాలు, సూర్య నమస్కారాలపై శిక్షణ ఇచ్చారు.

విద్యార్థులు ప్రతి అంశాన్ని ఎంతో ఆసక్తిగా, ఆహ్లాదకర వాతావరణంలో నేర్చుకున్నారు.

**ముగింపు వేడుకలో సందడి:**

చివరి రోజు నిర్వహించిన ముగింపు వేడుకలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన ఖిజయ జయహే తెలంగాణఖి పాట, నృత్యాభినయం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, ఉపసర్పంచ్ శ్రీను, వార్డు సభ్యులు మల్లారెడ్డి, తిరుపతి, కీర్తన, రామ్ శెట్టి రాజయ్య, జేఏసీ సంపత్, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ టి. వీరేశం, తిరుపతి, పీడీ రాజు, అపర్ణ, మహేందర్‌తో పాటు తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సెలవులను సద్వినియోగం చేసుకుని నూతన నైపుణ్యాలు నేర్చుకునేలా ఇలాంటి క్యాంపులు ప్రతి ఏటా నిర్వహించాలని తల్లిదండ్రులు కోరారు.



## మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నేటి నుంచి మే 30 వరకు నిర్వహించ తలపెట్టిన ఉమెన్స్ వీక్ (మహిళా వారోత్సవాల) కార్యక్రమం సోమవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ప్రారంభమైంది. మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి, మున్సిపల్ కమిషనర్ బి. కిషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మాట్లాడుతూ... మహిళలు కేవలం స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా, ఆర్థికంగా ఎదిగి ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం ఈ ప్రణాళికను అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు.

**-- ఇందిరా మహిళా శక్తి సభ్యులకు చీరల పంపిణీ....**

ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ విశేష కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్, మెప్మా టీఎంసీ, సీఎల్‌ఆర్‌పీలు, టీఎల్‌ఎఫ్ ఆర్‌పీలు, ఓబీలు, ఆర్‌పీలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## హుజురాబాద్ డిపో ముందు ఘనంగా గేటు ధర్నా...

### -- మేనేజర్‌కు వినతి పత్రం సమర్పణ...

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

తమకు రావలసిన రిటైర్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలంటూ తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు పోరుబాట పట్టారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా హుజురాబాద్ డిపో గేటు ముందు రిటైర్డ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం డిపో మేనేజర్‌కు తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ... ఆర్టీసీలో 30 నుండి 40 సంవత్సరాల పాటు అతి తక్కువ జీతాలతో సేవలు అందించి, రిటైర్ అయిన తమ పట్ల ప్రభుత్వం, మేనేజ్ మెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. మధ్య తరగతి జీవితాలు గడుపుతూ, వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా బకాయిలు విడుదల చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల ప్రధాన డిమాండ్ల ప్రకారం... ఆర్పీఎస్ 2017 బకాయిలతో పాటు, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, గ్రాట్యుటీలను తక్షణమే విడుదల చేయాలని, 2021 నుండి 2024 వరకు పెండింగ్‌లో ఉన్న 11 శాతం డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలని, తార్నాక ఆసుపత్రిలో రిటైర్డ్ ఉద్యోగులకు ప్రత్యేక వైద్య సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అలాగే భార్యాభర్తలిద్దరికి సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని, పిఎఫ్ పెన్షన్ మంజూరులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నివారించి, త్వరగా పరిష్కరించాలని, 8 ఏళ్లలో 300 మంది మృతి చెందారని, 2017 నుండి 2026 వరకు దాదాపు 15 వేల మంది ఉద్యోగులు రిటైర్ కాగా, ఇప్పటి వరకు ఎవరికీ ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం బాధాకరమని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు అందక, వైద్యం చేయించుకోలేక గత ఎనిమిదేళ్లలో దాదాపు 300 మంది రిటైర్డ్ కార్మికులు ప్రాణాలు కోల్పోయినా మేనేజ్మెంట్‌లో చలనం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి ప్రభుత్వం నెలకు రూ. 400 కోట్ల నిధులు విడుదల చేస్తున్నప్పుడు, తమ బకాయిల చెల్లింపులో ఎందుకు జాప్యం జరుగుతోందని వారు నిలదీశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ టిఎస్. సింగ్, వివిఆర్ రెడ్డి, ఎఆర్ రెడ్డి, జి. శుభవార్ధన్, వేల్పుల ప్రభాకర్, బోడ సుదర్శన్, మట్టెడ ఐలయ్య, జిఎం రెడ్డి, ఎండి. ఖాదర్, ఎం.బి. చారి, పిఆర్ మొగిలి తదితర రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## నేరాలు-దారుణాలు

## పోలీసుల ముమ్మర తనిఖీలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సోమవారం రాత్రి పోలీసులు నగరంలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. టౌన్ ఏసీపీ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, డాగ్ స్క్వాడ్‌తో కలిసి నగరంలోని పలు లాడ్జీలు, పాన్



షాపులు, ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాలలో అకస్మిక తనిఖీలు చేపట్టారు.

ఈ సందర్భంగా లాడ్జీలలో తలదాచుకుంటున్న వారి వివరాలను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పాన్ షాపుల్లో ఎలాంటి నిషేధిత పదార్థాలు విక్రయించకుండా తనిఖీలు చేశారు. అలాగే ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసులలో అనుమానాస్పద పార్సిళ్లు, వస్తువులపై డాగ్ స్క్వాడ్ సహాయంతో సోదాలు నిర్వహించారు.

తనిఖీల సందర్భంగా ఉన్నతాధికారులు సిబ్బందికి దిశానిర్దేశం చేస్తూ... పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గస్తీని మరింత ఉధృతం చేయాలని ఆదేశించారు. నగర ప్రజల భద్రత కోసం ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.

ఈ తనిఖీల్లో ఏసీపీ టౌన్, వెంకటస్వామి, ఎస్సై చేరాలు డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాలి దుమారానికి నేలమట్టమైన ఇండ్లు.....

**బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలి.....**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు..**

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం వీచిన గాలి దుమారానికి ఇండ్లు నేలమట్టమయ్యాయనీ పెళ్లి కూలిపోయిన బాధితులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కలెక్టర్, జమ్మికుంట మండల తాసిల్దార్ స్పందించి ఇండ్లు కూలి నష్టపోయిన బాధితులకు తక్షణమే స్పందించి ప్రభుత్వపరంగా సాయం చేసి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## నుస్తులాపూర్ లో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామపంచాయతీ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్యా శ్రీనివాస్ రావు ప్రారంభించారు. టిబి నిర్మూలనపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు టిబి నిర్ధారణకై ఛాతి పరీక్షలు, ఎక్స్ రే నిర్వహించి వ్యాధి నిర్ధారణైన వారికి 6 నెలల కోర్స్ మందులను ఉచితంగా అందిస్తారని, క్రమం తప్పకుండా మందులు వినియోగిస్తే టిబి పూర్తిగా నయమోతుందని సూచించి కార్యక్రమం ద్వారా మొత్తం 72 మందికి ఎక్స్ రే నిర్వహించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు దొంత హారిత, నగ్మా నౌషిన్, అలువాల రాజేంద్ర ప్రసాద్, టిబి సూపర్వైజర్ సదయ్య, టిబి కోఆర్డినేటర్ సంపత్, హెచ్.ఏలు శ్రీనివాస్, సబీయా, ఆశా కార్యకర్తలు పద్మ, భవాని, సుజాత, రజిత పాల్గొన్నారు.



## జనరల్ ఫండ్ నిధులు అన్ని వార్డులకు సమానంగా కేటాయించాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపాలిటీలోని సాధారణ సమావేశంలో చైర్పర్సన్ తిరుమల వసంత జనరల్ ఫండ్ నిధులను అన్ని వార్డులకు సమానంగా కేటాయించాలని బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఇందూరి తిరుమల వాసు కోరారు. పట్టణంలో శానిటేషన్ విషయంలో చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కు అవసరమయ్యే శానిటేషన్ ఖర్చులను టెండర్ పద్ధతిలో నిర్వహించాలన్నారు. కోరుట్ల పట్టణంలో ఏవైతే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయో వాటిపై చర్యలు తీసుకోవాలని, గడి బురుజుల స్థలానికి అక్రమ వీఎల్టి నెంబర్లను తొలగించాలని మున్సిపల్ చైర్ పర్సన్ వసంత ను ప్రశ్నించారు. బిజెపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సజావుగా కౌన్సిల్ సాధారణ సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పొందుపరచిన అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. పట్టణములోని అన్ని వార్డుల లో మురికి కాలువలు శుభ్రం చేయుటకు తగు చర్యలు తీసుకోవల్సిందిగా, నీటి ఎద్దడి గురించి గౌరవ వార్డు సభ్యులందరు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని వార్డులలో మురికి కాలువలు శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ విభాగములో 202526 ఆర్థిక సంవత్సరపు 92!! ఇంటి పన్ను వసూలు, ప్రస్తుత సంవత్సరము 202627 గాను 5!! రిబిట్ లో 41!!తో రూ. 2 కోట్ల 26 లక్షల పన్ను వసూలు చేసిన బిల్ కలెక్టర్లను చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్, కమిషనర్ కౌన్సిల్ సభ్యులంతా సన్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ , మున్సిపల్ వైస్ చైర్మన్ , కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యుల్సు మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ డిఈ ఈ, మేనేజర్, జెఏఓ, ఆర్ఓ, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఘనంగా న్యూట్రిషన్ డే వేడుకలు

భీమారం, ప్రభాతవార్త:

జగిత్యాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని భీమారం సెక్టార్ గ్రామాల్లో ప్రజాపాలన ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఉమెన్స్ వీక్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మండలంలోని వెంకట్రావుపేట క్లస్టర్ పరిధిలోని ఒడ్యాడ్, రాగోజీపేట, కాచారం, కమ్మరిపేట్, భీమారం, దమ్మన్నపేట, కల్వకోట, తొంబరావుపేట, మచాపూర్, రంగాపూర్ గ్రామాల అంగన్వాడీ కేంద్రాల్లో "న్యూట్రిషన్ డే" కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కల్పించారు. మంచి పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత వంటి సమస్యలను దూరం చేసుకోవచ్చని సర్పంచ్‌లు సూచించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామాల సర్పంచ్‌లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మేడిపల్లి లో ఘనంగా న్యూట్రిషన్ డే

మేడిపల్లి, ప్రభాతవార్త :



ప్రజా పాలన ప్రగతిప్రణాళిక ఉమెన్స్ వీక్స్ ప్రోగ్రామ్ లో భాగంగా సోమవారం రోజున న్యూట్రిషన్ డే ఘనంగా నిర్వహించారు. రక్తహీనత నుండి తల్లులను, పిల్లలను దూరం చెయ్యాలని జంక్ ఫుడ్ నివారించి ఇంట్లో ఆహారం తీసుకోవాలని సూచించారు. కిషోర బాలికలకు, తల్లులకు తక్కువ ఖర్చుతో కూడిన పోషక పదార్థాలపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ నాగసుధ రాణి, సురేష్, మధు , అంగన్వాడీ టీచర్స్ స్వప్న, ధనలక్షి ్మ, గీతారాణి శారద నర్మధ పాల్గొన్నారు..

## దశాబ్ది సంపద వనాల పథకంలో అవినీతి ఆరోపణలు

## నిధుల దుర్వినియోగంపై విచారణకు ప్రజావాణిలో వినతి

మేడిపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కొండాపూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దశాబ్ది సంపద వనాలు పథకంలో భారీ స్థాయిలో నిధుల దుర్వినియోగం జరిగిందంటూ భారతీయ కమ్యూనిస్టు పార్టీ, గ్రామ వికాస ఐక్యవేదిక నాయకులు ప్రజవాణిలో సోమవారం వినతి పత్రం అందజేశారు. గ్రామంలో ఎస్సారెస్పీ కాలువ పక్కన ఏర్పాటు చేసిన సంపద వనాల ప్లాంటేషన్ పనుల్లో అవకతవకలు జరిగాయని పేర్కొంటూ పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని, గ్రామంలో రెండు చోట్ల ఒక్కో స్థలంలో 423 చెట్ల చొప్పున మొత్తం 846 మొక్కలు నాటినట్లు అధికారిక రికార్డుల్లో నమోదు చేశారని, అయితే ప్రస్తుతం రెండు ప్రదేశాల్లో కలిపి సుమారు వంద చెట్లు మాత్రమే కనిపిస్తున్నాయని తెలిపారు. వాటిలో కూడా చాలా మొక్కలు ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని ఆరోపించారు. మొక్కల సంరక్షణకు అవసరమైన నీటి వసతి, పరిరక్షణ చర్యలు లేకపోవడం వల్లే పెద్ద ఎత్తున మొక్కలు నశించాయని పేర్కొన్నారు. 2025లో రీప్లేస్‌మెంట్ మొక్కల పేరుతో మరో లక్ష రూపాయల వరకు ఖర్చు చేసినట్లు బిల్లులు చూపించినప్పటికీ, ఆ మొక్కలు ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీలో చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి పాలక మండలి తీర్మానం తప్పనిసరి అయినప్పటికీ, ఈ పనులకు ఎలాంటి తీర్మానం లేకుండానే అమలు జరిపారని ఆరోపించారు. ఇది ముందస్తు ప్రణాళికతో చేసిన నిధుల దుర్వినియోగమనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ఫోటోలు, పత్రాలు తమ వద్ద ఉన్నాయని వెల్లడించిన నాయకులు, జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి, పరిశీలన చేయాలని కోరారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ, ఉపాధి అవకాశాలు, ఆర్థిక స్వావలంబన లక్ష్యాలతో ప్రారంభించిన దశాబ్ది సంపద వనాల పథకాన్ని కొంతమంది అధికారులు, స్థానిక పాలకులు అవినీతికి వేదికగా మార్చారని విమర్శించారు. ప్రజాధనం దుర్వినియోగం జరిగితే గ్రామీణ అభివృద్ధి లక్ష్యాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకొని సమగ్ర విచారణ నిర్వహించి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని సీపీఐ, గ్రామ వికాస ఐక్యవేదిక నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో చెరుకూరి రాజేశం, ఎదలాపురం దుబ్బరాజం, పిట్టల నారాయణ, ఎద్దండి భూమయ్య, రాంపల్లి రవి, పారకొండ గంగాధర్, పారకొండ వెంకటేష్, మరిపెల్లీ మురళీ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## పోషకాహారంపై అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని పలు అంగన్వాడి సెంటర్లలో న్యూట్రిషన్ డే వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడంతో రక్తహీనతతో పాటు పలు సమస్యలు. పరిష్కరించుకోవచ్చన్నారుపండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ ఆహార పదార్థాలను ప్రతిరోజూ ఆహారంలో తీసుకోవాలని, తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లతో పాటు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వినతుల వెల్లువ

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో కోరుట్ల డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం సోమవారం జరిగింది. రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, కోరుట్ల యందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజాల నుండి ఫిర్యాదులు, వినతులను డివిజన్ స్థాయి అధికారులతో కలిసి స్వీకరించారు. ఈ ప్రజావాణిలో 11 ఫిర్యాదులు అందుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి యల్. జివాకర్ రెడ్డి మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ లోని పలు మండలాల నుండి ప్రజల సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వచ్చారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, ఏడిఏ, సిడిపిఓ, తహసిల్దార్, ఏడిఏ, సిడిపిఓ, తహసిల్దార్, ఆర్అండ్బి ఆర్డబ్ల్యుఎస్ డిఈఈ, ఏఎస్సిడిఓ, ఏబిసిడిఓ, ఏటిడిఓ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల డిపో రిటైర్డ్ ఉద్యోగులు తమ సమస్యలపై ధర్నా

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



కోరుట్ల డిపో రిటైర్డ్ ఉద్యోగులు తమ సమస్యలపై ధర్నా సోమవారం నిర్వహించారు. ప్రధాన సమస్యలైన 2017 ఆర్ పి ఎస్ ఫిక్సేషన్ చేసి ఏరియర్స్ ఇవ్వాలని, 2025 వరకు ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు రావాల్సిన బకాయిలు ఇవ్వాలన్నారు. అనంతరం డిపో మేనేజర్ రిటైర్డ్ కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల డిపో రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు అధ్యక్షులు రాణా ప్రతాప్ సింగ్, కార్యదర్శి రాజా గంగారాం, కిషన్ రావు, కెవి స్వామి, లక్ష్మణ్, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు..

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**మంచిర్యాల జిల్లా**

**కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్, మే 25, ప్రభాతవార్త



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన పొగాకు బుచ్చిబాబు తాము కొనుగోలు చేసిన భూమిలో ఇంటి నిర్మాణం చేపట్టి కొంతమేర చేసి అనివార్య కారణాలతో నిలిపివేయడం జరిగిందని, నిర్మాణ గడువును పొడిగిస్తూ అనుమతి పత్రం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి పట్టణం ఒర్రెగడ్డ ప్రాంతానికి చెందిన బర్ల సుగుణ తన భర్తకు చెందిన ఆస్తిని ఆయన మరణానంతరం పెద్ద కుమారుడు తన పేరిట మార్పు చేసుకునేందుకు కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ క్రమంలో ఆస్తి మార్పిడిపై విచారణ జరిపి తమను రక్షి ంచాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం సింగాపూర్ కు చెందిన సల్లూరి పోశమ్మ తన భర్త పేరిట ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆయన మరణించారని అట్టి ఇంటిని తనకు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం నమ్నూర్ గ్రామానికి చెందిన మద్దెల గట్టయ్య తనకు గుడిపేట శివారులో గల భూమి రెవెన్యూ రికార్డులలో తప్పుగా నమోదు అయిందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణ రాజీవ్ నగర్ కాలనీకి చెందిన బొల్లం సుజాత తాను ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా ఎల్ 1 జాబితాలో ఉండి ఫేజ్ 1, 2 జాబితాలో పేరు రాలేదని, ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం జాఫర్ నగర్ కు చెందిన గెరిక దుర్గ తాము పూల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నామని, రెండు పడక గదుల ఇండ్లలో లక్కీ డ్రా పద్ధతిన ఇల్లు వచ్చిందని, సర్వే చేసి ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ సర్వర్ బి తన భర్త చనిపోయాడని, పిల్లల పోషణ కొరకు తనకు ఆసరా పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 91 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలి

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 25, ప్రభాతవార్త :



రైస్ మిల్లర్లు యాసంగి వరి ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని పాలనాధికారి చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాలతో కలిసి రైస్ మిల్లర్లు, వాహనాల కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు పంపించడం జరుగుతుందని,ఈ నేపథ్యంలో రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని తెలిపారు. హమాలీల కొరత లేకుండా స్థానికంగా ఉన్న హమాలీలను వినియోగించుకోవాలని, ధాన్యం తరలింపులో వాహనాల కొరత లేకుండా సంబంధిత కాంట్రాక్టర్లు వాహనాలను అందుబాటులో ఉంచాలని, అవసరం మేరకు స్థానికంగా ఉన్న వాహనాలను వినియోగించుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, గోనె సంచుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## హ్యాండ్‌బాల్ క్రీడాకారులకు టీషర్టు స్పాన్సర్ చేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

రామడుగు, ప్రభాతవార్త



హ్యాండ్‌బాల్ క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో యూత్ కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షులు అనుపురం పరుశురాం గౌడ్ క్రీడాకారులకు టీషర్టు సోమవారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువత క్రీడల వైపు ఆకర్షితులై ఆరోగ్యంగా ఎదగాలని, సెల్‌ఫోన్‌ల వాడకాన్ని తగ్గించాలని ఆయన పేర్కొన్నారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించిన ఎడవల్లి సాయి, సిరికొండ అమరేందర్, జట్టిపల్లి రాజులను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బసరవేణి లక్ష్మణ్ గారు, నమిలికొండ ప్రభాకర్, సిరికొండ శ్రీను, కోచ్ మూల వెంకటేష్, రామడుగు యువకులు సిరికొండ సాయితేజ, జెట్టిపెల్లి శ్రీను, గోనేపెల్లి శేఖర్, రాంప్రసాద్, రాగల్ల సంపత్, తోట వెంకటేష్, పొన్నం విజయ్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## సబ్సిడీ పై రైతులకు విత్తనాల పంపిణీ

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మండలంలో ప్యాక్స్ చొప్పదండి మండలం ఆర్నకొండ లో 50శాతం సబ్సిడీ కింద జీలుగా విత్తనాల పంపిణీ ప్రారంభము చేయడం జరిగినది. మండల వ్యవసాయ అధికారిని మమత, పి ఎ సి ఎస్ సీఈఓ తిరుపతిరెడ్డి ,కుమారస్వామి , వ్యవసాయ విస్తరణ అధికారులు సంపత్, రమ్య జోష్న , రైతులు , సేల్ కౌంటర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.



## ఎడ్యుకేషన్ హబ్ గా చొప్పదండి నియోజకవర్గం

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంగం**

గంగాధర,ప్రభాత వార్త :

గంగాధర లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు, టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను మంజూరు చేసిన సందర్భంగా గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యేమేడిపల్లి సత్యం.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం తోపాటు చుట్టుపక్కమండల ల పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ మొదటి శాసనసభ సమావేశాల్లోనే చొప్పదండి నియోజకవర్గం వర్గానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. తమ అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొప్పదండి నియోజకవర్గం వర్గానికి డిగ్రీ కళాశాలను మంజూరు చేసినట్టు తెలిపారు. రాజకీయాలకతీతంగా చొప్పదండి నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. చొప్పదండిలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల, రామడుగులో అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్, గంగాధర లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. మిగతా మండలాల్లో కూడా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రజలు సహకరించాలని కోరారు. గంగాధర మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చొప్పదండి నియోజకవర్గం ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, బోయినపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుమల్ల మనోహర్,ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,సువిన్ యాదవ్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, సర్పంచులు వేముల భాస్కర్, రామిడి రాజిరెడ్డి, బారాజు ప్రభాకర్ రెడ్డి, రాచమల్ల రవి,బాసవేణి శ్రీనివాస్,దాసరి శంకరయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## అంగన్వాడి కేంద్ర భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

రామడుగు, ప్రభాతవార్త.



మండలంలోని వెధిర గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటగిరిలో, లక్ష్మీ ్మపూర్ గ్రామం లో నూతనంగా నిర్మించబడిన అంగన్వాడి కేంద్ర భవనాలను సోమవారం నాడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నపిల్లలకు, తల్లులకు మంచి పోషకాహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. అంగన్వాడి సూపర్వైజర్, ఎంపీడీవో రాజేశ్వరి, కాంగ్రెస్ నాయకులు జవ్వాజి హరీష్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, పంజాల శ్రీనివాస్, కోల రమేష్ బొమ్మరావేణి తిరుమల తిరుపతి, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కలిసిన వీర్ల వెంకటేశ్వరరావు....

రామడుగు, ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు డిజిటల్ ప్రక్రియలో భాగంగా మంథని నియోజవర్గం పార్టీ సభ్యత నమోదు ఇన్చార్జిగా నియమించిన సందర్భంగా సోమవారం నాడు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను నంది నగర్ లోని వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ శ్రీ వీర్ల వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారన్నారు.

# రాయికల్ పట్టణంలోని రహదారిపై ధర్నా చేస్తున్న రైతులకు సంఘీభావం

## మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ..



**రాయికల్ ప్రభాతవార్త:**

జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ...వరి ధాన్యాకు బదులు మొక్కజొన్న పప్పు దినుసులు పండించాలని ప్రభుత్వం చెప్పింది ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ఖరీఫ్ లో వరి సాగు చేసిన రైతు రబి లో మొక్కజొన్న వేశాడు మొక్కజొన్న ప్రతి ఎకరానికి 40 క్వింటాళ్లు వస్తాయి ప్రభుత్వం 25 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్తున్నారు అయితే 25 క్వింటాలు కొంటే మిగతా 15 క్వింటాలు ఎటు పోవాలి 25 క్వింటాలకు మద్దతు ధర 2400 ఉంటే బయట 1600 నుండి 1800 ఇస్తున్నారు అంటే 15 క్వింటాలకు క్వింటాల్కు 600 చొప్పున రైతులు నష్టపోతున్నారు అంటే దాదాపుగా 9000 వరకు నష్టపోతున్నారు రైతు భరోసా ఎలాగో ఇవ్వడం లేదు కెసిఆర్ గారు ఎకరానికి 10,000 రూపాయలు ఇచ్చారు రేవంత్ రెడ్డి గారు చెప్తే నమ్ముతారో నమ్మరో అని రాహుల్ గాంధీ గారు వరంగల్ డిక్లరేషన్ లో వరి పంటతో పాటు ప్రతి పంటకు బోనసు ఇస్తామని చెప్పినారు బోనస్ కూడా లేకుండా పోయింది వరి ధాన్యంతో పాటు అన్ని రకాల పంటల కొనుగోలు విషయంలో కెసిఆర్ గారికి ఘనత దక్కుతుంది కెసిఆర్ గారు అధికారంలో ఉన్నప్పుడు మొక్కజొన్నకు మద్దతు ధర కల్పించి కొన్నాడు ప్రభుత్వం మారగానే విధానం విధానాలు మాయమైపోతాయా రాయికల్ మార్కెట్లో తూకం వేసిన మొక్కజొన్న 20 రోజులు అవుతుంది రోహిణి కార్తె ఆరంభం నాటికి వరి మొక్కజొన్న కొనుగోలు పూర్తయ్యేటివి ఇప్పటివరకు కొనుగోలు చేయకపోవడం ఇదే మొదటిసారి ప్రజా పాలన అంటే ప్రజలకు అందుబాటులో లేకపోవడమా ప్రజా పాలన అంటే ప్రజలను రోడ్డు ఎక్కివడమావిధి లేని పరిస్థితుల్లో రైతులు రోడ్ ఎక్కాల్సి వస్తుంది రెవెన్యూ అధికారుల్లో చలనం వచ్చినట్టుంది ఈరోజు ఐదు లారీలు తీసుకువచ్చి తూకం వేస్తామని అన్నారు ఈనెల 31 లోపు కొనుగోలు పూర్తి అవ్వాలి ఈరోజు మంత్రిగారు కూడా అన్నారు మాట నిలబెట్టుకోవాలని నేను అంటున్నాను ఇంకొక్క నాలుగు పంటలు అయిపోతే మనకు కెసిఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు మన పంటలకు మద్దతు ధర కల్పించడం గాని రైతు భీమా గాని రైతు భరోసా అన్ని ఇస్తారు యూరియా బస్తా కావాలి అంటే ఆప్ నిర్వహించడం రావాలి కానీ నాకే ఆ ఆప్ ఎలాగో తెలియదు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ యాప్ తీసుకొచ్చినారు దేశంలో ఎక్కడ లేని విధంగా సమస్యలన్నీ తెలంగాణలోనే ఉన్నట్టు అనిపిస్తుంది కాంగ్రెస్ నాయకులు నిరసన ధర్నాలు చేస్తున్నారు అది ఎందుకు చేస్తున్నారో కూడా అర్థం కావడం లేదు రైతులు సమస్యల్లో ఉంటే కొనుగోలు కేంద్రాల చుట్టూ ఎమ్మెల్యేలు గానీ మంత్రులు గాని వెళ్లకుండా పెట్రోల్ ధర పెరిగింది డీజిల్ ధర పెరిగింది అని అంటున్నారు అవును పెరిగింది బిజెపికి ఎంత బాధ్యత ఉందో కాంగ్రెస్ కూడా అంతే బాధ్యత ఉంటుంది దేశంలో పెట్రోల్ ధర అధికంగా ఉన్నవి కేవలం కాంగ్రెస్ పాలిత ప్రాంతాలైన కేరళ తెలంగాణలో మాత్రమే ఉన్నవి మిగతా రాష్ట్రాల్లో ఇంత లేవు రేవంత్ రెడ్డి సిగ్గుపడాలి పెట్రోల్ మీద 35!!వ్యాట్ ఉంది డీజిల్ మీద 28 శాతం వ్యాట్ ఉంది ఇది ఎక్కడ లేదు నార్త్ ఇండియాలో 18 నుండి 19 శాతం ఉంది దొంగే దొంగ అన్నట్టుగా ఉంది కథ దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్టు ఉంది పెట్రోల్ డీజిల్ ధరలకు కాంగ్రెస్ ధర్నా చేస్తది వడ్లు కొంటలేరని బిజెపి వాళ్లు ధర్నా చేస్తారు మోడీ గారు రేవంత్ రెడ్డి గారు ఒకరికొకరు పక్కన కూర్చొని బాయ్ బాయ్ అని నవ్వుతారు రైతుల రోడ్డు ఎక్కకుండా ఉండాలంటే రెవెన్యూ అధికారుల బాధ్యత ఉన్నది అని అన్నారుఆటో కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందిఆటో నడుపుతున్న సోదరులు కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తుందిఆటో కార్మికులకు నెలకు 1000 రూపాయలు ఇస్తామని 2 సంవత్సరాలు అవుతుందికేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పెట్రోల్ డీజిల్ ధరలతో ఆటో కార్మికుల పరిస్థితి చాలా ఇబ్బందిగా మారింది నెలకు 1,000 చొప్పున 2 సంవత్సరాల డబ్బులు రెండు లక్షల 20,000 వారికి అందించాలిధాన్యం సరఫరా ధాన్యం కొనుగోలు ప్రారంభం కాకుంటే రోడ్డు పైన వంట వార్పు కార్యక్రమం చేస్తాంఅధికారులు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి లేదంటే రైతుల పక్షాన మా పోరాటం కొనసాగుతుంది అన్నారుఈ కార్యక్రమంలో రైతులతో పాటు మాజీ జెడ్పీ చైర్మెన్ దావా వసంత సురేష్ సీనియర్ నాయకులు రామ్ చందర్ రెడ్డి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మల్లేష్ నాయకులు గోపి రాజారెడ్డి శ్రీధర్ రెడ్డి మహిపాల్ రెడ్డి హరీష్ రావు ఏనుగంటి రవి బత్తిని నాగరాజు రత్నాకర్ రావు చందు గుమ్మడి సంతోష్ లు మరియు వివిధ హోదాలో ఉన్న తీళీళీ శ్రేణులు పాల్గొన్నారు...

# జగిత్యాల వార్త

## తెలంగాణ జూనియర్ బాస్కెట్‌బాల్ లీగ్ నిజాం రాయల్స్‌కు ఎంపికైన వడ్డెపల్లి సుధాన్వి



**జగిత్యాల టౌన్ ప్రభ వార్త..**

తెలంగాణ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ జూనియర్ బాస్కెట్‌బాల్ లీగ్ అండర్15 టోర్నమెంట్‌కు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఒక అరుదైన రికార్డు సాధించింది. ఇటీవల జరిగిన టీజీబీఎల్ ఆటగాళ్ల వేలంలో జగిత్యాల పట్టణానికి చెందిన స్థానిక క్రీడాకారిణి వడ్డెపల్లి సుధాన్వి ప్రతిభ చాటి నిజాం రాయల్స్ జట్టుకు ఎంపికైంది. వడ్డెపల్లి మహేష్ కుమార్ మరియు లక్షీ ్మ కుమారి దంపతుల కుమార్తె అయిన సుధాన్వి.. ఈ లీగ్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఎంపికైన తొలి క్రీడాకారిణిగా సరికొత్త చరిత్ర సృష్టించింది. దేశంలోనే మొదటిసారిగా జూనియర్ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ లీగ్‌కు రాష్ట్రవ్యాప్తంగా భారీ స్పందన లభించగా, కఠినమైన సెలక్షన్ ట్రయల్స్ మరియు వేలం ప్రక్రియ ద్వారా సుధాన్వి తన స్థానాన్ని ఖరారు చేసుకుంది. ఈ అద్భుతమైన అవకాశాన్ని దక్కించుకున్న సుధాన్విపై, ఆమె తల్లిదండ్రులపై ఉమ్మడి జిల్లా క్రీడాకారులు, క్రీడా ప్రేమికులు మరియు స్థానికులు ప్రశంసల జల్లు కురిపిస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు. రాబోయే టోర్నమెంట్‌లో ఆమె మరింతగా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి స్తున్నారు. ఈసందర్భంగా మార్కండేయ దేవాలయం ప్రధాన అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ శాలువా కప్పి ఆశీర్వచనం చేసి అభినందించారు. జగిత్యాల పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు భోగ గంగాధర్, ఉపాధ్యక్షుడు భోగ రాజు, ప్రధానకార్యదర్శి జయరాజ్, సహాయకార్యదర్శి మానపురి మహేష్, కోశాధికారి కొక్కుల ప్రభాకర్, మంచాల జమున, మ్యాన శబరి, కస్తూరి నరేష్, కొప్పు సందీప్, వేముల శంకర్, సాంబరి కళావతి తదితరులున్నారు.

## నిరాదరిస్తున్న కొడుకులపై తండ్రి ప్రజావాణిలో ఫిర్యాదు

**జగిత్యాల టౌన్ ప్రాంత వార్త:**

ధర్మపురి మండల కేంద్రానికి చెందిన చా డ కిషన్ (70) అనే వృద్ధుడు పెద్ద కొడుకు వంశీ కృష్ణ ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నా, చిన్న కొడుకు రామ కృష్ణ రైస్ మిల్లు లో గుమస్తా గా పని చేస్తున్నా తల్లి దండ్రులను పోషించడం లేదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయం తో ప్రజావాణిలో కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ బి. రాజా గౌడ్ కు, ఆర్డీవో కార్యాలయం లో జరుగుతున్న ప్రజావాణి లో ఏ. వో. కోట వసంత లకు ఫిర్యాదు చేశారు. కాగా ఆ వృద్ధుడు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో విలేకరుల కు తన గోడు వినిపించారు. పోషణ వైద్య ఖర్చులు ఇవ్వాలని పెద్ద కొడుకు ను అడిగేతే పెద్ద కొడుకు, పెద్ద కోడలు మా వృద్ధ తల్లి దండ్రులను నానా వేధింపులకు గురిచేస్తున్నారని, ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టం కింద తమకు ప్రతి నెల రూ.పది వేయిలు ఇప్పించాలని, చిన్న కొడుకు రైస్ మిల్లు లో తక్కువ జీతం తో పని చేస్తున్న కారణం గా అయన స్థోమత మేరకు పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించాలని జిల్లా కలెక్టర్, ఆర్డీవోలను కోరారు. వృద్ధుడి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు, కే. సత్యనారాయణ, బాలయ్య తది తరులున్నారు.



## రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

### మండల వ్యవసాయ అధికారి తిరుపతి

**బీర్ పూర్ ప్రభాత వార్త.**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల పరిధిలోని రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు సొసైటి బీర్పూర్, కొల్వాయి, ఆగ్రోస్ తుంగూరు, బీర్పూర్ లలో అందుబాటులో ఉన్నాయనీ మండల వ్యవసాయ అధికారి తిరుపతి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. జీలుగా విత్తనాలు అవసరం ఉన్నటువంటి రైతులు ఆయా సొసైటీలలో సంప్రదించాలని ఒక బస్తా 2 నర ఎకరాలకు సరిపోతుందన సూచించారు. ప్రభుత్వం ద్వారా 50 శాతం సబ్సిడీ ద్వారా మాత్రమే చెల్లించవలసి ఉంటుందన్నారు. వరిపొలలలో జీలుగు విత్తనాలను చల్లుకొని 45 రోజుల లో అవి పూత దశలో దున్ని నాటు వేసినట్లయితే వరి అధిగ దిగుబడిని పొందవచ్చునని అన్నారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తీసుకొని బీర్పూర్ లోని ప్రాథమిక సహకార సంఘం కొల్వాయి, ప్రాథమిక సహకార సంఘం, ఆగ్రోస్ రైతు సేవకేంద్రం తుంగూర్, ఆగ్రోస్ రైతు సేవకేంద్రం, బీర్పూర్ లలో సంప్రదించాలని సూచించారు. జీలగ విత్తనాలకు సంబంధించి రైతులకు ఎలాంటి సందేహం ఉన్న,ఎలాంటి అవసరాలు ఉన్న సంబంధిత వ్యవసాయ శాఖ ఏఓ, ఏఈఓ లను సంప్రదించాలనీ తెలియజేశారు.



## ఈ నెల 27 న ఉమ్మడి జిల్లా యూత్ బాస్కెట్ బాల్ సెలెక్షన్స్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..**

ఈ నెల 27 న జగిత్యాల లోని వివేకానంద మినీ స్టేడియంలో ఉమ్మడి జిల్లా యూత్ బాస్కెట్ బాల్ బాల బాలికల సెలెక్షన్స్ నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి బి.అనంతరెడ్డి, రాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జి. వేణు గోపాల్ రెడ్డి లు తెలిపారు. ఇందులో పాల్గొనే ఉమ్మడి జిల్లాలకు సంబం దించిన క్రీడాకారులు 1.1.2010 తర్వాత జన్మించినవారు ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రంతో 27 న సాయంత్రం 5 గంటలకు జగిత్యాల లోని వివేకానంద మినీ స్టేడియంలో రిపోర్ట్ చేయగలరని తెలిపారు.

## భూముల ఆక్రమణపై తక్షణమే చర్యలు తీసుకోవాలి ప్రజావాణిలో ఎమ్మార్పీఎస్ ఫిర్యాదు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..**

జగిత్యాల పట్టణ కేంద్రంలోని విలువైన 'సర్దార్ సత్రం' ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్రమంగా చేపట్టిన కమర్షియల్ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్ కు సోమవారం వినతి పత్రం అందజేసి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. సర్దార్ సత్రం భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం ప్రభుత్వ భూమి అని, అలాంటి స్థలంలో అక్రమ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టడం అత్యంత దుర్మార్గమని నాయకులు అన్నారు. ఈ స్థలం గతంలో రైతులు, చిరు వ్యాపారుల విశ్రాంతి కోసం ప్రజల సహకారంతో ఏర్పాటు చేయబడిందన్నారు. అక్రమంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌లను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం మాదిగ, పట్టణ అధ్యక్షులు బొల్లారపు దివాకర్ మాదిగ, అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టపెల్లి లక్ష్మణ్ మాదిగతో పాటు పలువురు పాల్గొన్నారు.

# గర్భవతులకు ఎనిమియా పరీక్షలు.

**తిమ్మాపూర్, ప్రభాత వార్త**

:ప్రజా పాలన 99 వ ప్రణాళిక లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామ ంలో గర్భవతులకు ఎనిమియ టెస్టులు నిర్వహి ంచారు. తల్లుల తో వంటల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి, సర్పంచ్ గుంటి లావణ్య మల్లేశం, ఉప సర్పంచ్ మెరుగు మోహన్, నర్సింగాపూర్ సర్పంచ్ పెరిక రవీందర్, వార్డ్ మెంబర్లు, విలేజ్ డాక్టరు కుమార్, ఏఎన్ఎం అంజలి, ఆశా ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గర్భవతులు పాల్గొన్నారు



# శ్రీనిద్ మృతుకి బాధ్యులైన హంతకులను వెంటనే అరెస్ట్ చేయాలని ధర్నా

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ యం డి కాలనీలో అనుమానస్పద స్థితిలో మృతి చెందిన శ్రీనిద్ మరణానికి కారకులైన హంతకులను వెంటనే అరెస్ట్ చేయాలని సదాశివ పల్లి గ్రామస్తులు అలుగునూర్ చౌరస్తా రాజీవ్ రహదారిపై సోమవారం ధర్నా చేపట్టారు. శ్రీనిద్ హంతకులను గుర్తించి కఠినంగా శిక్షి ంచాలని బాధితుడి బంధువులు గ్రామస్తులు డిమాండ్ చేశారు. రోడ్డుపై బఠాయించి నిరసన తెలపడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది కలిగింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వటంతో ధర్నా విరమించారు.



# ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధిగా మేకల మహేష్ ఏకగ్రీవ ఎన్నిక

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామ ఉపసర్పంచ్ మేకల మహేష్ ఉపసర్పంచుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఉపసర్పంచుల సమావేశంలో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోగా, జిల్లా అధ్యక్షులుగా గోపగొని నవీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధిగా మేకల మహేష్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు కార్యవర్గం ప్రకటించింది. ఈ సందర్భంగా మేకల మహేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నుకున్న ఉపసర్పంచుల ఫోరం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ఉపసర్పంచుల పాత్ర కూడా కీలకమని, గ్రామ పాలనలో సర్పంచ్‌తో సమన్వయంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఉపసర్పంచులు ముందుంటారని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ఉపసర్పంచుల సేవలు ఎంతో అవసరమని, సర్పంచ్‌లతో కలిసి గ్రామ ప్రగతికి కృషి చేస్తామని తెలిపారు.



# అంగన్వాడీల్లో మహిళా వారోత్సవాలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

ప్రజాప్రాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 25వ తేదీ నుండి నుండి 30వ తేదీ వరకు నిర్వహించే మహిళా వారోత్స వాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు వర్చువల్ ఇనాగరేషన్ సీఎం చేత ఓపెనింగ్ చేయించడం జరిగింది. ఇందులో భాగంగా చిగురుమామిడిలోని రెండు అంగన్వాడి కేంద్రాలు కూడా ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్స వం జరిగింది. ఈ కార్యక్రమం లో సిడిపిఓ శ్రీలత, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ కిరణ్ కుమార్, సూపర్వైజర్ ఇస్రోచ్ సుల్తానా, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ ప్రణీత, పీఆర్ ఏఈ చిగురుమామిడి నిరంజన్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రమేష్, ఉప సర్పంచ్ విజయ, వార్డు సభ్యులు నాగెల్లి హరీష్, శివ ఆంజనేయులు, చెరుకు సమ్మయ్య, చిగురుమామిడి అంగన్వాడీ టీచర్స్, అంగన్వాడి ఆయాలు తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా శ్రీకాంత్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా గుగులోతు శ్రీకాంత్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయం నియామకపు ఉత్తర్వుల ప్రకటన సోమవారం విడుదల చేసింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా రెండోసారి బాధ్యతలు అప్పగించడానికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్ , కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఎస్టి మోర్చా బలోపేతానికి , బిజెపి విధానాలను, కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పథకాలను గిరిజన ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లడానికి కృషి చేస్తానని శ్రీకాంత్ తెలిపారు.

# శాతవాహన హోటల్ మేనేజ్మెంట్ పరీక్ష వాయిదా

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

ఈద్‌ఉల్‌అజ్హా (బక్రీద్) పండుగ సందర్భంగా ఈ నెల 28న జరగాల్సిన హోటల్ మేనేజ్‌మెంట్ రెండవ సెమిస్టర్ పరీక్ష (అకామడేషన్ ఆపరేషన్స్ 2) వాయిదా పడిందనీ సోమవారం ఒక ప్రకటనలో పరీక్షల నియంత్రణాధికారి డా. డి. సురేష్ కుమార్ తెలిపారు. ఇంతకుముందు ప్రకటించిన సమయాల ప్రకారమే, ఎటువంటి మార్పు లేకుండా అదే పరీక్షను ఆయా కేంద్రాలలో జూన్ 5న నిర్వహిస్తామని పరీక్షల నియంత్రణాధికారి పేర్కొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ



క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 353 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 23 దరఖాస్తులు

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

ప్రజావాణికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ పరిదిలోని డివిజన్ల సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుండి కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 23 దరఖాస్తులలో టౌన్ ప్లానింగ్ 9 , రెవెన్యూ 5, ఇంజనీరింగ్ 1, పారిశుధ్యం 4, పెన్షన్ 3, ఎస్టాబ్లిష్మెంట్ 1 చొప్పున వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం లో ప్రతి సోమవారం ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దరఖాస్తులను సెక్షన్ల వారిగా అధికారులకు అప్పగించి, నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజావాణి దరఖాస్తుల పట్ల అధికారులు నిరక్ష ్యంల వహించకుండా సమస్యను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ ఖాదర్ మొహియుద్దీన్, డిసిపి బషీరొద్దిన్, ఏసిపి శ్రీధర్, సూపరింటెండెంట్ సునీల్, షాహిదా, వెటర్నరీ అధికారి దుర్గా ప్రసాద్ రెడ్డి, ఎంహెచ్ఓ సుమన్, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.







# న్యాయవాదుల నిరసనలు

**కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:**

న్యాయవాది కాజా మొయిజోద్దీన్ హత్యకు నిరసనగా కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు సోమవారం విధులను బహిష్కరించి నిరసన




తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో విధులు బహిష్కరించిన న్యాయవాదులు కోర్టు ఆవరణలో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు, హత్యలు పెరిగిపోయాయని ప్రభుత్వం వీటిపై వెంటనే చర్యలు తీసుకొని నిందితులను అరెస్ట్ చేయాలని, న్యాయవాదులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పలువురు న్యాయవాదులు ఈ హత్యను ఖండిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు బండ శివ , సుంకే దేవకిషన్, బెజ్జంకి శ్రీకాంత్, అనురాధ, న్యాయవాదులు నాగరాజు, సంపత్, శంకర్, స్వామి, సత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# 30 ఏళ్ల సుదీర్ఘ సేవలకు ఘన వీడ్కోలు

### హోంగార్డు నముండ్ల సుందరయ్య కు సీపీ గౌస్ ఆలం సత్కారం

**కరీంనగర్ క్రైమ్ , ప్రభాతవార్త:**

పోలీసు శాఖలో హోంగార్డుగా చేరి, మూడు దశాబ్దాలుగా నిస్వార్థంగా సేవలందించిన నముండ్ల. సుందరయ్య సోమవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, సుందరయ్యను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నైట్ డ్యూటీ కోర్టు వాచ్ విధులు నిర్వహించిన సుందరయ్య 1996 లో విధుల్లో చేరి తన 30 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఎంతో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. పోలీసు శాఖలో హోంగార్డుల పాత్ర కీలకమని, క్షేత్రస్థాయిలో వారు అందించే సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన సుందరయ్య శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడవాలని ఆయన ఆకాంక్షి ంచారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది సమక్షంలో సుందరయ్యకు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో ఏసీపీ (ఏఆర్) ప్రతాప్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (హోంగార్డ్స్) శ్రీధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవి కమిషనరేట్‌కు చెందిన ఇతర పోలీసు అధికారులు, హోంగార్డులు పాల్గొన్నారు.



## రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాల పంపిణీ...

**జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పరిధిలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలను సోమవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్



పరిధి కొత్తపల్లిలోని రైతు ఆగ్రోస్ ఎరువుల దుకాణంలో సబ్సిడీపై జీలుగ విత్తనాల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రాష్ట్రంలోను కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. పంట ప్రారంభానికి ముందు వ్యవసాయ భూములలో పోషక విలువలను పెంచేందుకు జీలుగ విత్తనాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. జమ్మికుంట ఇల్లందకుంట వీణవంక మండలాలలో మండలానికి 280 క్వింటాళ్ల చొప్పున జీలుగ విత్తనాలు సబ్సిడీపై పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. 30 కేజీల బ్యాగు ధర రూ.2,453 లు అని, 30 కిలోల సంచి రెండున్నర ఎకరాల వరకు వేసుకోవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ౖ, జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, పిఎసిఎస్ జమ్మికుంట చైర్మన్ పొనగంటి సంపత్, మార్కెట్ సూపర్వైజర్ బాబాలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు సల్ల ప్యాకెట్ల పంపిణీ :

### శ్రమకు చల్లని భరోసా

**కమలాపూర్: ప్రభాత వార్త..**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో సోమవారం మండుటెండలో చెమటోడ్చి పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ వనజ కళాధర్ సల్లా ప్యాకెట్లు పంపిణీ చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు.గ్రామంలోని పెద్ద చెరువులో పూడికతీత పనులు చేస్తున్న ఉపాధి కూలీల వద్దకు స్వయంగా వెళ్లిన సర్పంచ్, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలు నీరసించకుండా ఉండేందుకు చల్లని సల్ల ప్యాకెట్లు అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వనజ కళాధర్ మాట్లాడుతూ, "గ్రామానికి ఊపిరి పోస్తున్నది మీ శ్రమే. మీ



చేతుల మీదుగానే చెరువులు నిండుతున్నాయి, కాలువలు పారుతున్నాయి. ఎండనకా, వాననకా కష్టపడే మీ చెమట చుక్కలే మన గ్రామానికి నిజమైన సంపద" అని కొనియాడారు."ఉపాధి హామీ అంటే కేవలం కూలీ పని కాదు, అది గ్రామ నిర్మాణ యజ్ఞం. మీరు తీసే ప్రతి పార మట్టి గ్రామ అభివృద్ధికి వేసే ఒక ఇటుక. మీ ఆరోగ్యం మాకు ముఖ్యం. వేసవి తాపాన్ని తట్టుకుని పనిచేస్తున్న మీకు మేము ఎప్పుడూ అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు.సర్పంచ్ చూపిన ఆప్యాయతకు ఉపాధి కూలీలు హర్షం వ్యక్తం చేశారు. కష్టాన్ని గుర్తించి చల్లని సల్ల అందించడం ఎంతో ఊరటనిచ్చిందని తెలిపారు. గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధి కూలీల సంక్షేమానికి తమ పాలకవర్గం కట్టుబడి ఉందని సర్పంచ్ స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మక్క, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళ సంఘాలలోని సభ్యులకు, సంఘంలో లేని మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ చీరల పంపిణీ కార్య క్రమం మరో మూడు రోజులు ఉంటుందని ఆయన తెలిపారు. మహిళలు మీ వార్డులలో పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు, వార్డు ఆఫీసర్ గోపి భాస్కర్, గుంటి సాయికృష్ణ, సిఎల్అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు సరళ, రజిత లతో పాటు తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ చేయూత ఇవ్వాలి....

### ఇందిరమ్మ ఇళ్ల సంఖ్య పెంచాలి.

**వీణవంక, ప్రభాత వార్త:**



జూన్ 2న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే చేయూత పెన్షన్లు కొందరికి కాకుండా, ర్హులైన అందరికీ అందించాలని,అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల సంఖ్యను పెంచాలని బొంతు పల్లి గ్రామ సర్పంచ్ బావు సంపత్,మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వార్త పత్రిక తో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిం చిన పెన్షన్ల కంటే మూడు వంతులు అర్హులైన వారున్నారని ,గతములో ఇలాంటి ఆర్భాట ప్రకటనలు చేసి ఆత్మీయ భరోసా,రాజీవ్ యువ వికాస పథకాలు ఆదిలోనే నిలిచి పోయాయని గుర్తుచేశారన్నారు.గత ప్రభుత్వం ఏక కాలంలో పదిలక్షల మంది కి పెన్షన్లు మంజూరి చేసిందన్నారు.మాడున్నరేళ్ల తర్వాత లక్ష పెన్షన్ల అంటే 12500 గ్రామాలకు ,ఒక్కొక్క ఊరికి 12 మందికి రావచన్నారు.నియోజక వర్గానికి 500 ల ఇండ్లను రిజర్వ్ చేసి,వివిధ దశలో నిలిచిన గృహాలకు ఆర్థిక సహాయం చేయడాన్ని ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామన్నారు.గతములో వలె నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరీ చేయాలని కోరారు.

## వీవో బిల్డింగ్ నిర్మాణం భూమి పూజ

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఈ జీ ఎస్ గ్రాంట్స్ కింద మంజూరైన నిధులతో వీవో బిల్డింగ్ నిర్మాణం కోసం సోమవారం రోజున కొబ్బరికాయ కొట్టి సర్పంచ్ కొంకట మోనిక భూమి పూజ చేసారు. ఈకార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి, ఏఈ నిరంజన్ రెడ్డి, ఉప సర్పంచ్ కాసర్ల హరీష్, పంచాయతీ కార్యదర్శి వేముల నాగరాజు, వార్డ్ సభ్యులు కంది శంకర్, చట్ల శృతి, తోట రజిత, మాచమల్ల రమేష్, కత్తుల లక్ష్మి ౖ, సుకోషి పద్మ, కొంకట బిక్షపతి, అందె సంపత్, సత్యనారాయణ,మహిళా సంఘాల సభ్యులు కొమ్రే జ్యోతి, మాచమల్ల శ్రీమతి, కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున్ రెడ్డి, కిషోర్, రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## ఘనంగా సమ్మర్ క్యాంప్ ముగింపు ఉత్సవాలు...

**ఇల్లందుకుంట, ప్రభాతవార్త:**

ఇల్లందకుంట మండల కేంద్రంలోని పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంటలో సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సమ్మర్ క్యాంప్ 11.05.2026న ప్రారంభంకాగా, నేడు చివరి రోజు కావడంతో 15 రోజులు లాంగ్వేజ్ స్కిల్స్, కూచిపూడి నృత్యం, ఆర్ట్ అండ్ డ్రాయింగ్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యక్రమాల మీద



మండలంలోని ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు గల విద్యార్థులందరికీ బోధించారు. సమ్మర్ క్యాంపు ముగింపు సందర్భంగా విద్యార్థులందరికీ పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్లీమ్ నస్మీన్ మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంప్ విద్యార్థుల యొక్క మానసిక, శారీరక ఉల్లాసానికి మరియు విద్యార్థుల యొక్క సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఉపయోగపడుతుందని ఇల్లంతకుంట పాఠశాలలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు స్వేచ్ఛాయుత వాతావరణంలో కూచిపూడి నృత్యం, కర్సివ్ హ్యాండ్ రైటింగ్, ఇండోర్ గేమ్స్ అయినటువంటి చెస్, క్యారం, షటిల్ బ్యాడ్మింటన్, ఆర్ట్ అండ్ డ్రాయింగ్ పెయింటింగ్ కార్యక్రమాలపై నలుగురు టీచింగ్ ఇన్స్ట్రక్టర్లను నియమించి విద్యార్థులకు ఈ యొక్క సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరిగిందని విద్యార్థులందరూ చాలా చురుగ్గా పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచారని అలాగే మన పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట పాఠశాలలో అనుభవద్యులైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేయుచున్నారని పదవ తరగతిలో 100!! ఉత్తీర్ణత సాధించామని మన పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ఫైనల్ పై విద్యాబోధన చేయుచున్నామని చక్కటి గ్రంథాలయము సైన్స్ ల్యాబ్, రుచికరమైనటువంటి మధ్యాహ్న భోజనము, ఉచిత పాఠ్య పుస్తకములు, నోట్ బుక్స్ మరియు ఈ విద్యా సంవత్సరం నుండి ప్రతి విద్యార్థికి 21 వస్తువులు కలిగిన కిట్టు బ్యాగు ఉచితంగా ప్రభుత్వం ద్వారా అందిస్తున్నామని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇల్లందకుంట మండల విద్యాధికారి కే. రాములు మాట్లాడుతూ మన పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15 రోజులుగా ఈ యొక్క సమ్మర్ క్యాంప్ని నిర్వహించడం జరిగిందని, పాఠశాలలో నిర్వహించిన కూచిపూడి నృత్యము, హ్యాండ్ రైటింగ్, ఇండోర్ గేమ్స్, చిత్రలేఖనము వంటి కార్యక్రమాలను ప్రత్యేక శిక్షణ పొందిన ఇన్స్ట్రక్టర్ల ద్వారా నేర్పించడం జరిగిందని ఇది ఇల్లందకుంట మండలంలోని అన్ని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే జయప్రకాష్, సిహెచ్ వేణు, కే శంకర్, సమ్మర్ క్యాంప్ ఇన్స్ పెక్టర్లు శ్రీమన్నారాయణ, సహశ్రీ, ధ్రువంశ్, రాజేందర్ లతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నష్టపోయిన గీతకార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి.....

### సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి,తనుగుల గ్రామాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో వేల సంఖ్యలో తాటి ఈత వనాలు దగ్ధం కాగా ఈ మేరకు సోమవారం తనుగుల మడిపల్లి గ్రామాలలో ఘటనా స్థలాన్ని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో వేల సంఖ్యలో తాటి ఈతవనాలు దగ్ధం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు నిత్యం కల్లు గీస్తూ జీవనోపాధి పొందుతున్న ఎంతోమంది గీత కార్మికులు ఈ ప్రమాదం వల్ల ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గీత కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలోనే సంబంధిత ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రం అందజేయనున్నట్లు రంజిత్ కుమార్ గౌడ్ తెలిపారు.



# ప్రజావాణి దరఖాస్తుకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన గండి సుగుణ తనకు అంత్యోదయ కార్డు ఇప్పించాలని కోరుతూ



దరఖాస్తు చేసుకోగా పౌరసరఫరాల శాఖ అధికారిక రాస్తూ నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఒక కలెక్టర్ సూచించారు. గోదావరిఖని చెందిన సువర్ణ గోదావరిఖని ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ద్వారా పేషంట్ కేర్ విభాగం క్రింద తనకు పని చూపించినప్పటికీ 15 రోజులలో తొలగించారని తనకు పని తిరిగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా గోదావరిఖని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన మాచర్ల సుగుణ తన భర్త మరణించారని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వధశాల ఉన్నా వీధులే కబేళాలు.

**. గోదావరిఖనిలో మాంసం విక్రయాలపై అధికారుల నిర్లక్ష్యం**

**మోనంగా మున్సిపల్ అధికారులు?**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

గోదావరిఖని నగరంలో మాంసం విక్రయాల వ్యవహారం రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోంది. నగరపాలక సంస్థ పరిధిలో అధికారిక స్లాటర్ హౌస్ ఉన్నప్పటికీ, దాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా కాలనీలు, మురుగు కాలువల పక్కలు, రహదారుల అంచులు, బహిరంగ ప్రదేశాలే అక్రమ వధ కేంద్రాలుగా మారుతున్నాయి. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన మున్సిపల్, పశుసంవర్ధక శాఖ అధికారులు మాత్రం కళ్లుమూసుకుని వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారులు మాంసం వ్యాపారులతో కుమ్మక్కై వ్యవహరిస్తున్నారనే అనుమానాలు ప్రజల్లో బలపడుతున్నాయి. ముడుపులు కు అలవాటు పడ్డ అధికారులకు ప్రజల ఆరోగ్యం కంటే అక్రమాలే ముఖ్యం... అంటూ స్థానికులు మండిపడుతున్నారు. రోడ్లపైనే వధలు.. దుర్వాసనతో ఇబ్బందులుగోదావరిఖని పట్టణంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచే జీవాలను బహిరంగంగా వధిస్తున్న దృశ్యాలు సాధారణమయ్యాయి. రోడ్లపక్కన, కాలనీల మధ్యలో, డ్రైనేజీల సమీపంలోనే ముఖ్యంగా ఊర్వశి థియేటర్ ప్రాంతంలో మేకలు, గొర్రెలను వధించి మాంసం విక్రయాలు నిర్వహిస్తున్నారు. పరిశుభ్రత నిబంధనలు పూర్తిగా గాలికొదిలేస్తూ రక్తం, వ్యర్థాలను బహిరంగంగానే పారబోస్తుండటంతో పరిసర ప్రాంతాలు దుర్వాసనతో నిండిపోతున్నాయి. ఇళ్ల సమీపంలో ఈ పరిస్థితులు నెలకొనడంతో మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఈ వ్యర్థాల వల్ల ఈగలు, దోమలు పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ నగరపాలక సంస్థ అధికారులు మాత్రం ఒక్కసారి కూడా సమగ్ర తనిఖీలు నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పశువైద్యుల ధ్రువీకరణ లేకుండానే విక్రయాలునిబంధనల ప్రకారం వధించే ప్రతి జీవాన్ని పశువైద్యులు పరీక్షించి ఆరోగ్యకరమైనదేనని ధ్రువీకరించాలి. కానీ గోదావరిఖనిలో అలాంటి వ్యవస్థ పూర్తిగా కనుమరుగైందనే ఆరోపణలు ఉన్నాయి. ఏ జీవాన్ని ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు..? అది ఆరోగ్యవంతమా..? రోగబారిన పడిందా..? అన్న విషయాలపై ఎలాంటి పర్యవేక్షణ లేకుండానే మాంసం విక్రయాలు సాగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో అనారోగ్యంతో చనిపోయిన జీవాలను కూడా తక్కువ ధరకు కొనుగోలు చేసి రహస్యంగా విక్రయిస్తున్నారనే ప్రచారం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. ఆదివారాలు, పండుగ రోజుల్లో భారీ స్థాయిలో మాంసం వ్యాపారం జరుగుతున్నప్పటికీ అధికారుల తనిఖీలు మాత్రం కనిపించడం లేదు. ప్రజల ఆరోగ్యంతో



ముడిపడిన అంశాన్ని ఇంత నిర్లక్ష్యంగా తీసుకోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్లాటర్ హౌస్ ఎందుకు పనికిరావడం లేదు..?గోదావరిఖనిలో కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన స్లాటర్ హౌస్ ఉన్నప్పటికీ అది పూర్తి స్థాయిలో వినియోగంలో లేకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. అక్కడే జీవాలను వధించి పరిశుభ్రమైన పరిస్థితుల్లో మాంసం విక్రయాలు జరగాల్సి ఉండగా, బహిరంగ వధలు మాత్రం యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. నగరపాలక సంస్థ అధికారులు కఠిన చర్యలు తీసుకుని అన్ని మాంసం విక్రయాలను స్లాటర్ హౌస్‌కే పరిమితం చేయాల్సి ఉన్నా, ఇప్పటివరకు అలాంటి చర్యలు తీసుకోలేదు. అక్రమ వధ కేంద్రాలపై కేసులు నమోదు చేయడం, జరిమానాలు విధించడం, లైసెన్సులు రద్దు చేయడం వంటి చర్యలు కేవలం ఫైళ్లకే పరిమితమయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత గల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా రామగుండం నగరపాలక సంస్థ అధికారులు మేల్కొని అక్రమ మాంసం విక్రయాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# 100 రోజుల హామీలు.. అమలు మాత్రం శూన్యం

**గోదావరిఖని,ప్రభ్తవార్త:**

ఎద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 49వ డివిజన్‌లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు పూర్తిగా విస్మరించారని మాజీ కార్పొరేటర్ అభ్యర్థి నగునూరి రాజు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో “100 రోజుల్లో డివిజన్ రూపురేఖలు మారుస్తాం” అంటూ ప్రజలకు హామీలు ఇచ్చిన నాయకులు, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తనకు ఓటేస్తే అభివృద్ధి జరగదని ప్రచారం చేసి, ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారని ఆయన అన్నారు. “మేమే అధికారంలో ఉంటాం.. మేమే అభివృద్ధి చేస్తాం” అంటూ ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చిన నాయకులు ఇప్పుడు డివిజన్ వైపు కూడా చూడటం లేదని మండిపడ్డారు. డివిజన్‌లో ఇప్పటికీ పారిశుధ్య సమస్యలు అలాగే ఉన్నాయని, వీధి దీపాలు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ఇందిరమ్మ ఇండ్లు, సీసీ కెమెరాలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం వంటి హామీలు ఎన్నికల సభలకే పరిమితమయ్యాయని విమర్శించారు. 100 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పిన పనులు ఇప్పటికీ ప్రారంభ దశలో కూడా కనిపించడం లేదని అన్నారు. గతంలో ఉమ్మడి 25వ డివిజన్‌గా ఉన్న సమయంలోనే అభివృద్ధి కోసం టీయూఎఫ్ఐడీసీ కింద సుమారు ఏడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు డీపీఆర్‌లు సిద్ధం చేశామని నగునూరి రాజు గుర్తు చేశారు. ఆ సమయంలో అధికార పార్టీకే చెందిన కొందరు నాయకులు అభివృద్ధికి అడ్డుపడ్డారని ఆరోపించారు. గత పాలకవర్గం హయాంలో అప్పటి ప్రభుత్వం రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి కోసం టీయూఎఫ్ఐడీసీ కింద ప్రత్యేకంగా రూ.100 కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. ప్రస్తుతం కార్పొరేషన్ పరిధిలో కనిపిస్తున్న అనేక అభివృద్ధి పనులు ఆ నిధులతోనే జరిగాయని, ప్రస్తుత ప్రజాప్రతినిధులు కొత్తగా చేసిన పని ఏమీలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలను తప్పుదారి పట్టించి అధికారంలోకి వచ్చిన నాయకులు ఇప్పుడు ప్రజల సమస్యలపై మోనం పాటిస్తున్నారని నగునూరి రాజు అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ అభివృద్ధి కోసం మరో వంద రోజుల గడువు ఇస్తున్నామని, ఆ సమయానికి కూడా పనులు పూర్తి కాకపోతే ప్రజలను వెంటబెట్టుకుని అధికారులను నిలదీస్తామని హెచ్చరించారు. అవసరమైతే ప్రభుత్వ అధికారులతో పోరాడి అయినా డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## పెద్దపల్లి వార్త



### దాన్యం కొనుగోలు సజావుగా సాగుతున్నాయి

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొనుగోలు కేంద్రం కు వచ్చి అధిక తూకం వేస్తున్నారని మోసపూరితపు మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ కుమ్మరికుంట గ్రామ శాఖ అధ్యక్షులు తీగల శ్రీకాంత్ మీడియా సమావేశంలో తెలియజేశారు. గతంలో పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అధికంగా దోపిడీకి పాల్పడ్డారని ఇలాంటి దుష్ప్రచారాలు చేయకుండా వాస్తవాన్ని తెలుసుకొని నడుచుకోవాలని తెలిపారు. ఇక్కడి రైతుల సమక్షంలో ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతుంది. ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పై ఆరోపణలు చేయడం తగదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి వడ్లు కటింగ్ లు లేకుండా ధాన్యాన్ని సజావుగా తీసుకువెళ్లే విధంగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, ఆయనపై దుష్ప్రచారం చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఈర్ల స్వామి, జూలపల్లి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పొన్నం రమేష్ గౌడ్, తమ్మనవేణి భూమయ్య, దొడ్ల రాజేశం, బండారి శ్రీకాంత్, సిద్ధం స్వామి, ఒరుగంటి దిలీప్ రావు, శివ, సంతోష్, రాజమోళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అ మహిళా సంఘ భవనానికి భూమి పూజ

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో సోమవారం ఎన్ఆర్ఈజీఎస్ పదిలక్షల నిధుల నుండి మహిళా సంఘ భవన నిర్మాణం కు అబ్బాపూర్ గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తామని, ఈ నిధుల ద్వారా సంఘ భవన నిర్మాణానికి, మహిళలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమరాజి మమత రాజకుమార్, వార్డు సభ్యులు అంజయ్య, నరసింగం, శంకరయ్య, లక్ష్మణ్, లావణ్య, పద్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి సయ్యద్ మోహిమిన్, పంచాయత్ రాజ్ ఏఈ రాజశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### న్యాయవాది హత్యకు నిరసనగా విధుల బహిష్కరణ.



**. సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

హైదరాబాద్ హైకోర్టు న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ హత్య ఘటనను తీవ్రంగా ఖండిస్తూ సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. న్యాయవాదిపై జరిగిన దారుణ హత్య పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, బాధ్యులపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్ మాట్లాడుతూ న్యాయ వాది ఖాజా మొయినుద్దీన్ హత్య కేసులో నిందితులను వెంటనే గుర్తించి, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. న్యాయవాదుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని, విధులు నిర్వహించే సమయంలో న్యాయవాదులకు భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మృతుని కుటుంబ సభ్యులకు సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. న్యాయవాదుల భద్రత విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ సెక్రటరీ ఆవునూరి సత్యనారాయణతో పాటు న్యాయవాదులు భూసారపు బాలకిషన్ ప్రసాద్, జోగుల రమేష్, బోయిని భూమయ్య, గుడ్ల వెంకటేష్, మల్యాల కరుణాకర్, అంబాల రాజు, అశోక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ట్రెండ్ సెట్ చేస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే

**అడిగి ఆగం చేద్దామనుకుంటే 24 గంటల్లో పని చేసి చూపిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి**

**లారీలను స్వయంగా తరలించి...రైతుభంధవుడయ్యాడు**

**రోడ్డుపై లారీలు ఆపి స్వయంగా లారీ ఎక్కి కొనుగోలు కేంద్రాలకు తరలించిన ఎమ్మెల్యే సత్యం**

**రైతుల కోసం ఎవరూ చేయని సాహసం చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**




చొప్పదండి,ప్రభాతవార్త:

సమస్య ఎక్కడ ఉంటే అక్కడ సత్యమన్న అక్కడ అనేది నేటి తీరు....తన పనితీరుతో ప్రశ్నించే ప్రత్యర్థుల చేత కూడా ప్రశంశలు పొందుతున్న నయా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. అడిగి ఆగం చేద్దామనుకుంటే 24 గంటల్లో పని చేసి చూపిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. చొప్పదండినియోజకవర్గ ము లో నయా కొత్త ట్రెండ్ సెట్ చేస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై సర్వత్రా ప్రశంశలు కురుస్తున్నాయి. రైతాంగం ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే సరైన లారీలు ధాన్యాన్ని తరలించేందుకు రాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితులను అర్థం చేసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గతంలో ఏ ప్రజా ప్రతినిధి స్పందించని విధంగా కరీంనగర్ జగిత్యాల జాతీయ రహదారిపై చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని గంగాధర మండలం లోని మూడు కొనుగోలు సెంటర్లను పరిశీలించగా రైతుల ధాన్యం కొనుగోలు జరిపినప్పటికీ వాటిని తరలించేందుకు లారీలు లేకపోవడాన్ని అర్థం చేసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గంగాధర లోని చెక్ పోస్ట్ వద్ద ఇసుక లారీలను చొప్పదండి ఎమ్మెల్యే స్వయంగా వాటిని ఆపి, సంబంధిత లారీ యజమానులతో మాట్లాడారు. లారీలను రైతుల ఇబ్బందులను అర్థం చేసుకొని యజమానులు కొనుగోలు కేంద్రాలకు పంపించాల్సిందిగా త్వరగానే లోడ్ చేయించి గమ్యస్థానానికి చేర్చి లోడును దించిపిస్తామని స్వయంగా ఎమ్మెల్యే సత్యం చెప్పడంతో వెంటనే ఒప్పుకున్న లారీ యజమానులు తీసుకువెళ్లాల్సిందిగా చెప్పడంతో వెంటనే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లారీలు ఎక్కడ వెళ్లిపోతాయి అన్న ఆలోచనతో తానే స్వయంగా లారీలో ఎక్కి మూడు సెంటర్లకు లారీలను తరలించారు. అక్కడే ఉండి స్వయంగా లారీలను లోడ్ చేయించి పంపించే వరకు రైతులతో కలిసి అక్కడే ఉన్నారు. ఇంతవరకు ఏ ఎమ్మెల్యే కూడా ఎక్కడ కూడా రైతుల కోసం ఇలా స్వయంగా లారీలను చెక్ పోస్ట్ ల వద్ద ఆపివేసి యజమాలను ఒప్పించి రైతుల కోసం కొనుగోలు కేంద్రాలకు తరలించి ధాన్యాన్ని లోడ్ చేయించి రైస్ మిల్క్ పంపించి కాళీ చేయించిన ధాకలాలు లేవు. నియోజకవర్గంలోని ప్రజల సమస్యలపై అనునిత్యం ముందుండి సమస్యలు తీరేంతవరకు అధికారులను పురమాయించి పరిష్కరిస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరో అడుగు ముందుకు వేసి రైతులకు అండగా నిలిచి వారి పక్షాన నిలవడానికి రైతాంగం సర్వత్ర ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును అభినందిస్తుంది. ప్రకటనలు చేసే ఎమ్మెల్యేలను చూశాము కానీ ఇలా సమస్య ఉందంటే అక్కడే ఉండి సమస్యను పరిష్కరించే ఎమ్మెల్యేను ఇప్పుడే చూస్తున్నాను రైతుల పేర్కొనడం, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనితనానికి నిదర్శనంగా నిలుస్తుంది. గత కొన్ని రోజులుగా జిల్లా కలెక్టర్ను చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని పలు సెంటర్లను పరిశీలించడంలో, సమస్యలను పరిష్కరించడంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముందు ఉంటున్నారు. రైతుల ధాన్యాన్ని తరలించేందుకు లారీలు పెట్టడంలో అలసత్వం ప్రదర్శిస్తున్న లారీ యజమానుల తీరు పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటు కలెక్టర్, ఎమ్మెల్యే ఎన్ని మార్కులు చెప్పిన లారీలను పెట్టడంలో యజమాలు వ్యవహరిస్తున్న తీరు పై విసుగెత్తిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏకంగా జాతీయ రహదారిపై ఇసుక లారీలను ఆపి యజమాలను ఒప్పించి రైతుల ధాన్యాన్ని తరలించడంలో యుద్ధ ప్రాతిపదికన స్వయంగా ఎమ్మెల్యే చేసిన తీరును ప్రతి ఒక్కరు అభినందించడం గమనార్హం.

# చొప్పదండి వార్త




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మార్కెట్లో మజ్జిగ పంపిణీ

చొప్పదండి,ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో సోమవారం చొప్పదండి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొనగిరి చంద్రశేఖర్ జయశ్రీ దంపతుల పుట్టినరోజు సందర్భంగా వారి సౌజన్యంతో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డు లో 300 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి కాలం సందర్భంగా వేసవి తాపం తో ఇబ్బంది పడుతున్న రైతులకు, గుమాస్తా లకు, హమాలీ కార్మికులు మరియు కూలీలకు మజ్జిగ వితరణ చేశారు. అనంతరం దాత బోనగిరి చంద్రశేఖర్ ను శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ, కార్యదర్శి సిరిపురం రాజు, జిల్లా క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం, కో ఆర్డినేటర్స్ పెద్ది లక్ష్మి మికాంతం, తొడుపునూరి లక్ష్మయ్య, నలుమాచు సుధాకర్, మాడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఓబులాపూర్ పాఠశాలలో పోకిరీల వీరంగం

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలోని ఓబులాపూర్ ప్రభుత్వ జడ్పీ హైస్కూల్ ఆవరణలో గుర్తుతెలియని పోకిరి లు మద్యం సీసాలు పగలగొట్టి వీరంగం సృష్టించారు, సోమవారం ఉదయం పాఠశాల తెరువగా వరండాలో తాగిన బీరు సీసాలు పగలగొట్టి ఉండదాన్ని గమనించి న పాఠశాల హెడ్మాస్టర్ ఓబులాపూర్ సర్పంచ్ గ్యాతం కుమార్ కు సమాచారం అందించారు, ఈ సందర్భంగా సర్పంచ్ పాఠశాల ఆవరణలో జరిగిన ఈ సంఘటన స్థలాన్ని పరిశీలించి పోలీసులకు సమాచారం అందించారు, పాఠశాలలో మద్యం సీసాలు పగలగొట్టిన సంఘటన దురదృష్టకరమని, ఇకముందు ఇలాంటి సంఘటనలకు పాల్పడితే బాధ్యులు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ కుమార్ హెచ్చరించారు,

## కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న జగిత్యాల కోర్టు జడ్జి

మల్యాల/ ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సోమవారం జగిత్యాల ఫస్ట్ అదనపు సెషన్స్ జడ్జి సునీత రవీందర్ రెడ్డి లు దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయ ప్రకారం అర్చకులు స్వస్తి వేద మంత్రలతో జడ్జి దంపతులను స్వాగతించి అనంతరం ఆలయంలో స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ జడ్జి దంపతులకు శేష వస్త్రం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు, కార్యక్రమంలో జిల్లా కోర్టు అధికారులు, ఆలయ సూపరిండెంట్ చంద్రశేఖర్ ,టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు,

## రైతులు పంట కోత పొలాలను తగుల పెట్టవద్దు

**చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి**

చొప్పదండి,ప్రభాతవార్త:

ఇటీవలికాలంలో వ్యవసాయ భూముల్లో పంట కోత అనంతరం మిగిలిన గడ్డి, పంట అవశేషాలను రైతులు కాల్చడం వలన మండలంలోని పలు గ్రామాల్లో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం విలేకరుల తో మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఎండ తీవ్రత, గాలుల ప్రభావంతో మంటలు వేగంగా వ్యాపించి సమీప పంట పొలాలు, విద్యుత్ తీగలు, చెట్లు, గృహాలు, ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగే అవకాశం ఉంది. అదేవిధంగా పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు భూమి సారవంతత కూడా తగ్గిపోతుంది. ఈ నేపథ్యంలో రైతు సోదరులు పంట అవశేషాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తగులబెట్టరాదని విజ్ఞప్తి చేయడమైనది. రైతులు పాటించవలసిన సూచనలు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. పంట అవశేషాలను కాల్చకుండా పశువుల మేతగా లేదా సేంద్రీయ ఎరువుగా వినియోగించాలి. పొలాల్లో మంటలు వేయాల్సిన పరిస్థితి వచ్చినా, సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వకుండా చేయరాదు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు, రహదారుల సమీపంలో మంటలు వేయరాదు. ఎండ మరియు గాలి ఎక్కువగా ఉన్న సమయాల్లో అగ్ని పెట్టడం పూర్తిగా నివారించాలి. చిన్న మంట కూడా పెద్ద అగ్ని ప్రమాదానికి దారితీయవచ్చని గుర్తుంచుకోవాలి. ఎక్కడైనా మంటలు కనిపించిన వెంటనే అగ్నిమాపక శాఖ లేదా పోలీసులకు సమాచారం అందించాలి. ప్రజల ప్రాణాలు, ఆస్తులు మరియు పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత. రైతులు సహకరించి అగ్ని ప్రమాదాలను నివారించాల్సిందిగా ఎస్సై నరేష్ రెడ్డి కోరారు.




## ప్రభుత్వ ఆసుపత్రి అనీమియా స్క్రీనింగ్ డ్రైవ్ మండల వైద్యాధికారి కీర్తన

చొప్పదండి,ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ల ఆదేశాల మేరకు సోమవారం చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 25 నుంచి 30 వరకు పి పి పి పి రాష్ట్ర కార్యక్రమంలో భాగంగా చొప్పదండి 1వ సెంటర్ లో గర్భిణీ స్త్రీల కు ఎనీమియా స్క్రీనింగ్ చేయడం జరిగిందని మండల వైద్యాధికారి కీర్తన పేర్కొన్నారు. ఈ మేరకు మండలం లోని అన్ని సెంటర్ల లో 100శాతం గర్భిణీ స్త్రీలకు ఎనీమియా స్క్రీనింగ్ నిర్వహించాలని కీర్తన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యులు కీర్తన, సురేందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, అంగన్వాడీ పర్యవేక్షకులు సుధారాణి, నస్రత్, పర్యవేక్షకులు శ్రీదేవి, పర్యవేక్షకులు జకీర్ హుస్సేన్, పర్యవేక్షకులు, ఎ ఎన్ ఎం లు, ఆశలు పాల్గొన్నారు.

## పోషకాహారాలపై మహిళలకు అవగాహన

మల్యాల/ ప్రభాతవార్త



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మల్యాల మండలంలోని ముత్యంపేట, రామన్నపేట లోని పల్లె దవాఖానాలో మహిళా వారోత్సవాలను నిర్వహించారు, ఈ సందర్భంగా గర్భవతులకు హేమాగులోబిన్ పరీక్షలు నిర్వహించారు, ముఖ్యంగా మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు, మహిళలలో ఏనామీయా వలన కలుగు నష్టాలను వివరించారు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని వివరించారు, కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, తహసిల్దారు శ్రీనివాస్, ఐసిడిఎస్ సిడిపిఓ వీరలక్ష్మి మ్మ, విద్యాధికారి జయసింహారావు, అంగన్వాడీ సూపర్వైజర్ పవిత్ర, టీచర్లు పద్మ,శారద, మమత పాల్గొన్నారు,

# సింగరేణికి,ప్రజలకు బీఆర్ఎస్, టీబీజీకేఎస్‌తోనే రక్షణ

### 420 హామీలు 6 గ్యారంటీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**రామగిరి ప్రభాతవార్త**

సింగరేణికి, ప్రజలకు బిఆర్ఎస్, టీబీజీకేఎస్ తోనే రక్షణ అని 420 హామీలు ఆరుగ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ముఖ్యంగా కాంగ్రెస్ కు వెలుగులు వస్తే సమాజానికి చీకటే అలుగుకుంటుందని మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం సింగరేణి ఆర్జీ 3 డివిజన్ ఓసీపీ 2 గేట్ మీటింగ్ లో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. పదేండ్ల పాటు సింగరేణి సంస్థను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదే అని రాష్ట్రవ్యాప్తంగా 420హామీలు, ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ సింగరేణి కార్మికులకు 250గజాల స్థలం, 20లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేసిందని, ఈ ప్రాంతంలో ఎవరికైనా ఒక్కరికి స్థలం, పైసలు ఇచ్చిండ్లా అని ఆయన ప్రశ్నించారు. రెండేళ్ల కాలంలోనే కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం తెలిసి అనేక మంది బయటకు వస్తున్నారని, ముందుగానే గ్రహించిన జీవన్‌రెడ్డి, విద్యా కమిటి చైర్మన్ ఆకునూరి మురళీ లాంటి కాంగ్రెస్‌ను వీడారని ఆయన గుర్తు చేశారు. కమ్యూనిస్టు ఆలోచనలు ఉన్నవారు ఇప్పటికైనా బయటకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు వస్తే మొసలి కన్నీళ్లతో మన ముందుకు వచ్చి మళ్లీ మోసం చేసే ప్రమాదం ఉందని ఆయన గుర్తు చేశారు. సింగరేణి ఓసీ 2లో ఎక్కడెక్కరి వారో వచ్చి పని చేసేవారని, కానీ ఈనాడు పరిసర ప్రాంతాల వారు ఇక్కడ కార్మికులుగా పని చేస్తున్నారని, అలాగే వ్యవసాయ రైతులుగా ఉన్నారని వీరంతా ప్రభుత్వ పనితీరుతో ఎంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో అర్థం అవుతుందన్నారు. ఇటు కార్మికులను, అటు కర్షకుల పరిస్థితులు ఈనాడు మనకు కల్లకు కట్టినట్లు కన్పిస్తుందన్నారు. ఆనాడు గొప్ప గొప్ప మాటలు చెప్పితే వాళ్ల నోటికి మొక్కాలని కేసీఆర్ అన్నారని, ఇన్ని హామీలు



ఎలా అమలు చేస్తరని అడిగితే సంపద సృష్టిస్తం...కడుపు కట్టుకుంటం.. ప్రజలకు పంచుతమని ఎవరు వినని గొప్ప మాటలు చెప్పి ఈనాడు గద్దెను ఎక్కిండ్లని అన్నారు. ఇటీవల జరిగిన ఒక రిటైర్డ్‌మెంట్ కార్యక్రమానికి వెళ్తే అక్కడ కార్మికుల కండ్లలో ఆనందం చూడలేదని, కన్నీళ్లే కన్పించాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిపెండెంట్ కార్మికులను అన్‌ఫిట్ చేస్తున్నారని, ఇంకా ఆనాడు తమ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన డిపెండెంట్ ఉద్యోగాలపై ఎంక్వైరీ చేస్తమంటున్నారని ఆయన అన్నారు. మీరు ఓట్లేసిన ఎమ్మెల్యేలు ఎక్కడ ఉంటున్నరో కనబడుతరలేదు, మంథని ఎమ్మెల్యే మాత్రం హైదరాబాద్‌లోనే ఉంటానని చెప్పినా ఆయనకే అవకాశం ఇచ్చారని అన్నారు. పదేండ్ల అన్ని రంగాల్లో ముందుకు పోయిన సంస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని, కార్మికులను ఇబ్బందులు పెడుతన్నారని ఆయన వాపోయారు. ఆనాడు సింగరేణి సంస్థ భూసేకరణలో ముందు వరుసలో నిలిచి సంస్థకు అండగా నిలిచామని, కార్మికులకు, అగిపోయిన వారసత్వ ఉద్యోగాలు తీసుకువచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. సింగరేణి కార్మికులు తెలంగాణ ఉద్యమంలో సింహబాగం ఉన్నారని, 40రోజుల పైచిలుకు సమ్మె చేసి కార్మికులు ఏ నాయకుడు ఎలా ఉంటడని ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉండదని, ఇక కమ్యూనిస్టు పార్టీ పని అయిపోయిందన్నారు. ఖమ్మంలో ఇండ్లను కూలగొడుతుంటే ఒక్కరు కూడా ముందుకు పోలేదని ఆయన వివరించారు. కింది నుంచి పైవరకు ఇండ్లను కూలగొట్టడం, ఉద్యోగాలు తొలగించడం, భూములు గుంజుకోవడం, రియల్ ఎస్టేట్ దందాల కోసమే కాంగ్రెస్ పని చేస్తుందని ఎద్దేవా చేశారు. దేశానికి రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ శ్రేయస్కరం కాదని, ఆనాడే మహాత్మా గాంధీ చెప్పిందని, ఇవాల స్పష్టంగా కనిపిస్తుందన్నారు. బారత రాజ్యాంగం ఇచ్చిన అంబేద్కర్ నుంచి అట్టుడుగు వర్గాలను మోసం చేసి హింసించిన కాంగ్రెస్ ఆనాడు అంబేద్కర్‌ను అవమానపర్చిందన్నారు. కేసీఆర్ దళిత బందు ఇస్తే అంబేద్కర్ అభయహస్తం 12లక్షలు ఇస్తమని మోసం చేసిండ్లన్నారు. సింగరేణిలో క్యాంటిన్‌లు బాగు చేస్తమని మోసం చేశారని, ఏనాడైనా మన పిల్లల చదువుల గురించి, తల్లిదండ్రుల ఆరోగ్యం గురించి ఆలోచన చేసిండ్లా అని ప్రశ్నించారు. ఆనాడు కేసీఆర్ అమలు చేసినవే తప్ప కొత్తగా అమలు చేస్తున్నవి ఏమీ లేదన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రజాపాలన చూసి ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చిండ్లని సమయం ఎప్పుడు వస్తదని ఎదురుచూస్తున్నరన్నారు. మూడు ఓట్లు ఉన్న కుటుంబానికి 40ఏండ్లు అధికారం ఇస్తే 35వేల ఓట్లు ఉన్న కులానికి నాలుగు ఏండ్లు అవకాశం ఇచ్చిండ్లని ప్రజాస్వామ్య విలువలు ఏ విధంగా ఉన్నయో అర్థం కావడం లేదన్నారు. సింగరేణి కార్మికులు మాత్రమే రాష్ట్రాన్ని రక్షించగలుగు తరన్నారు. ఐటీ మినిష్టర్ చేతిలో ఉద్యోగాలు ఉన్నా ఒక్కరికి ఇప్పించలేదని, ఒక్క ఇండస్ట్రీ ప్రతిపాదన లేదన్నారు. ఈ ప్రాంతంలో సహజ వనరులు ఉన్నా వాటి ద్వారా పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి పెట్టడం లేదన్నారు. వేల సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉన్నా ఆ దిశగా మంత్రి ఆలోచన చేయడంలేదని, ఎన్నికలు వస్తే ఇస్త్రీ లేని బట్టలు వేసుకుని వచ్చి మనల్ని మళ్లీ మోసం చేయాలని చూస్తారని అన్నారు. సింగరేణి కార్మికులు గొప్పగా ఆలోచన చేసి సమయం దొరికినప్పుడల్లా చర్చ పెట్టాలని, ప్రజలను చైతన్యం చేయాలని ఆయన ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఈ గేట్ మీటింగులో టీబీజీకేఎస్ నాయకులు వేముల రవిశంకర్, దేవ శ్రీనివాస్,దాసరి మల్లేష్, ఇసంపల్లి రమేష్, శ్రీనివాస్ రెడ్డి, పింగళి సంపత్ రెడ్డి, సుద్దాల తిరుపతి, వివి గౌడ్,పొన్నం సదయ్య, సైండ్ల సత్యనారాయణ, అల్లం రమేష్ , బద్దె ఉదయ్ ,బీ అర్ ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్, మేదర బోయిన కుమార్ యాదవ్, కాపురబోయిన భాస్కర్, దామెర శ్రీనివాస్, రోడ్డ శ్రీనివాస్, మెడగోని రాజన్న, గాజుల ప్రసాద్,అసం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**రామగిరి ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు సూచించారు. అందుకు తగిన ఏర్పాట్లను చేయాలని అన్నారు.జీ.ఎం కార్యాలయమునందు సోమవారం వివిధ గనుల, విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్2 న అన్ని గనులు, విభాగాల్లో ఉదయం జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని, గనులను, కార్యాలయాలను మామిడి తోరణాలతో, కొబ్బరి, అరటి ఆకులతో, రంగు రంగుల కాగితాలతో అలంకరించాలని సూచించారు. రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణము ముందు గల అమరవీరుల స్థూపానికి, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్



జయశంకర్ చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ రన్ జి.ఎం కార్యాలయం వరకు జరుగుతుందని తెలిపారు. స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణములో సాయంత్రం సాంస్క ృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, రుచికరమైన తెలంగాణ రుచులను తెలిపే తినుబండారాల స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ సంస్క ృతిని తెలిపేల సాంస్క ృతిక కార్యక్రమాలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ఉద్యోగులు, వారి కుటుంబాలకు సంతోషించేలా వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ సమావేశంలో ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వోటుజియం బి.వి.సత్యనారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె. రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, ఐ ఈ డిజియం బి.టి.మురళీ కృష్ణ, ఫైనాన్స్ డిజియం సి. జె.సురేఖ, ఏరియా వర్క్ షాప్ డిజియం మేనేజర్ రాంరెడ్డి , ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, అధికారులు కళ్యాణ్ చక్రవర్తి, రాజేశ్వరి, శ్యామల , కోల శ్రీనివాస్, మేఘన, సునీల్ ప్రసాద్, రాజేశం, తో పాటు వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## 27న మంథని కి రైతు గోస బీజేపీ భరోసా

**మంథని ప్రభాతవార్త:**

ఈ నెల మే 27న మంథనిలోని వ్యవసాయ మార్కెట్ ను రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యేలు, ఎంపీల బృందం బస్సుయాత్ర తో రైతు గోస బిజెపి భరోసా అనే పేరుతో సందర్శించనున్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు. దీని కోసం ముందస్తుగా సోమవారం భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మంథని వ్యవసాయ మార్కెట్ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నెల రోజులుగా ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకొస్తే నత్త నడకన ధాన్యం కొనుగోలు చేస్తున్నారని వాపోయారు. ఈ కొనుగోలు లో కూడా ప్రతి బస్తాకు మూడు కిలోల చొప్పున క్వింటాలకు 6 కిలోలు అదనంగా తూకం వేస్తూ అటు అధికారులు ఇటు రైస్ మిల్లర్లు రైతు నడ్డి విరుస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు ఏం చేస్తున్నారని



ప్రశ్నించారు. గ్రేడింగ్ పేరిట అదనపు తూకం వేస్తూ రైతును నట్టేట కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతుందని విమర్శించారు. ఈ బస్సు యాత్రలో రాష్ట్రబిజెపి అధ్యక్షుడు ఎమ్మెల్యేలు ఎంపీలు బృందం కాటారం మీదుగా మంథనిలో పర్యటించి పెద్దపల్లి కి యాత్ర కొనసాగిస్తారని తెలిపారు. కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి, కొండపాక సత్య ప్రకాష్, కోమల మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ యాదవ్, బిరుదు గట్టయ్య, శివంగాని సతీష్, సబ్బని సంతోష్, బోయిని నారాయణ, పట్టణ సామల అశోక్, ఎడ్ల సాగర్, రేపాక శంకర్, ఎల్కా సదానందం, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## సర్పంచులు ఎన్నికై 5 నెలలైనా మండల సమావేశం ఏది ?

**ముత్తారం, ప్రభాతవార్త:**



సర్పంచులు ఎన్నికై 5 నెలలైనా మండల సమావేశం ఏది అని బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 2 సంవత్సరాల తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరిగాయని చెప్పారు. నూతన సర్పంచులు ఎన్నికై 5 నెలలు ముగుస్తున్నా ఇంతవరకు ఒక్క మండల సర్వసభ్య సమావేశం కూడా పెట్టకపోవడం దారుణమన్నారు. దీనివల్ల పల్లెల్లో ప్రజలు తాగునీటి ఎద్దడితో పాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు సైతం గ్రామాలను సందర్శించడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం మండలంలో ఏ శాఖకు ఏ అధికారి ఉన్నారో కూడా తెలియని గందరగోళ పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశం ఏర్పాటు చేస్తే అధికారులు, సర్పంచుల సమన్వయంతో సమస్యలు తీరేవని, కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి సమావేశాన్ని నిర్వహించాలని కోరారు.

## నీటి సమస్య పరిష్కరానికి ప్రత్యేక చర్యలు



**మంథని ప్రభాతవార్త:**

మంథని మున్సిపల్ పరిధిలోని 11 వార్డులో( మర్రివాడ)నీటి సమస్య దృష్టిలో ఉంచుకొని అదే వార్డు కు చెందిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ దృష్టికీ తీసుకవెల్లి సోమవారం పరిష్కారం చేశారు. 11వ వార్డు సమస్యల పై ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ ఛైర్మెన్ ఓడ్నాల శ్రీనివాస్ సహకారంతో కొత్త మోర్టర్ సాంక్షన్ చేసి వాటర్ ట్యాంకు ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు అయన తెలిపారు. కాగా 11వార్డు మర్రివాడ లో బోర్ మోటర్ తో పాటు ట్యాంక్ ను ఏర్పాటు చేసినందుకు మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు, మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, కమిషనర్ మనోహర్ లకు మర్రివాడ సంబంధించిన ప్రజల పక్షానా శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ఎల్లంకి వంశీధర్,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే పంచాయతీ కార్యదర్శి

బుగ్గారం ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యదర్శి యం.ఎ.అక్బర్ ప్రజల వద్దకే వెళ్లి తన వంతు సేవలు బాధ్యతా యుతంగా అందిస్తున్నారు. ప్రజలకు కావలసిన పంచాయతీ కార్యాలయ సేవలతో పాటు గ్రామ అభివృద్ధి కోసం, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు శానిటేషన్, నీటి సరఫరా, కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం, వీధి దీపాల ఏర్పాటు, చెట్లు. పెంచడం, తదితర సేవలు మెరుగైన రీతిలో అందిస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రస్తుత చేయూత పెన్షన్ లు అందుకుంటున్న సుమారు 1000 మందికి లైఫ్ సర్టిఫికెట్ మాదిరి ఆన్ లైన్ లో ఆధార్ అతెంటికేషన్ కోసం కండ్లు ఫోటో తీయడం కూడా తాను స్వయంగా చేస్తున్నారు. పెన్షన్ దారులు బుగ్గారం లో సుమారు 1050 మంది ఉండగా నేటితో దాదాపు 75 శాతం మందికి ఆన్లైన్ అతెంటికేషన్ కూడా ఆయన పూర్తి చేశారు. కురువృద్ధులు, వికలాంగులు ఉన్న చోటికే వారి ఇండ్లలోకి వెళ్ళి ఆన్ లైన్ ఆధార్ అతెంటికేషన్ చేస్తున్నారు. మండుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు ఎండ దెబ్బకు గురి కావద్దనే ఆలోచనతో... ఆయా ప్రాంతాలలో మహిళలకు,



వృద్ధులకు కూడా వారి వాడల్లోనే తన మొబైల్ ద్వారా ఆన్ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందుతున్నారు. అటు అధికారులకు, ఇటు ప్రజలకు అన్యోన్యంగా అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు తక్షణ కర్తవ్యంగా తన సేవలు అందిస్తూ అధికారుల మెప్పు కూడా పొందుతున్నారు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ అనే తేడాలు లేకుండా అన్ని పార్టీల నాయకులతో, కార్యకర్తలతో చనువుగా ఉంటున్నారు. అందరూ మెప్పు పొందేలా తన విధి నిర్వహణలో బాధ్యతలు నెరవేరుస్తూ ప్రజా సేవలు కొనసాగిస్తున్నారు. బుగ్గారం పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న అక్బర్ సేవలు ఇలాగే కొనసాగి, ప్రజా సేవలో ఆయన మరింత అంకిత భావంతో పని చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని బుగ్గారం ప్రజలు కోరుకుంటున్నారు.

## దేవి చౌడలమ్మ ను దర్శించుకున్న మంత్రి అడ్లూరి

గొల్లపల్లి , ప్రభాతవార్త

:మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి చౌడలమ్మ జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు, ఆలయ పూజారులు పూర్ణకుంభంతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు పాడిపంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.



జాతర ఉత్సవాలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ ,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, ప్రధాన కార్యదర్శి జెల్లా అనిల్, మాజీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ శనిగరం మల్లేశం, మాజీ ఎంపిటిసి లంబ లక్ష్మణ్, సర్పంచులు నక్క స్రవంతి జమలాకర్, ముల్కల శిరీష శ్రీనివాస్, మేడిపల్లి రాంరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కట్ట లక్ష్మణరావు,నాయకులు కిష్టంపేట రమేష్ రెడ్డి,సుద్దాల శేఖర్,సర్పంచులు, ఉప సర్పంచ్ లు , నాయకులు, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త



## అనారోగ్యంతో బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన కట్కూరి లచ్చవ్వ (72 ) అనే వృద్ధురాలు అనారోగ్యంతో సోమవారం బావిలో దూకి ఆత్మహత్య కు పాల్పడింది. ఎస్సై రమేష్ కథనం ప్రకారం మల్యాల గ్రామానికి చెందిన లచ్చవ్వ గత ఆరు నెలలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుందని . ప్రస్తుతం కరీంనగర్‌లోని అక్షయ హాస్పిటల్ లో డయాలసిస్ చికిత్స పొందుతోందని వ్యాధి నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది గ్రామ శివారులోని మల్లారపు నారాయణ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. మృతురాలికి కుమారుడు,నలుగురు కుమార్తెలు ఉన్నారు

## బుగ్గారం ఎక్స్ రోడ్డు వద్ద ఆగుతున్న ఎక్స్ ప్రెస్ బస్

### బుగ్గారం ఎక్స్ రోడ్డు పేరుతోనే ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్ టికెట్

బుగ్గారం ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు వద్ద తెలంగాణ ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సు ఆగుతుందని ప్రముఖ ఉద్యమ నాయకుడు, సామాజిక కార్యకర్త, తెలంగాణ జనసమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి తెలిపారు. మన "బుగ్గారం ఎక్స్ రోడ్డు" పేరుతోనే ఆర్టిసి బస్ టికెట్ కూడా జారీ చేస్తున్నారని ఆయన సూచించారు. ఆదివారం ఉదయం: 744 గంటలకు ఆయన స్వయంగా బుగ్గారం ఎక్స్ రోడ్డు వద్ద సిరిసిల్ల డిపో కు చెందిన టి.జి. 02 టి. 4015 నంబర్ గల తెలంగాణ ఆర్టీసీ బస్సు ఆపుకొని మంచిర్యాల వరకు ప్రయాణం చేసినట్లు వివరించారు. ఉదయం : 744 బుగ్గారం ఎక్స్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్ ప్రయాణం మొదలై 903 గంటలకు కేవలం 116 ఒక గంట 16 నిమిషాలలో మంచిర్యాల చేరుకోవడం జరిగిందన్నారు. సిరిసిల్ల డిపో నుండి మంచిర్యాల బెల్లంపల్లి వరకు వెళ్తున్న ఈ ఆర్టీసీ బస్ డ్రైవర్ కండక్టర్ లకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. బుగ్గారం మండల ప్రజలతో పాటు దేశ పౌరులంతా మన బుగ్గారం ఎక్స్ రోడ్డు వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆర్టీసీ లోని ఎక్స్ ప్రెస్ బస్ సేవలు కూడా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఒకవేళ ఎప్పుడైనా, ఏదైనా ఎక్స్ ప్రెస్ బస్ బుగ్గారం ఎక్స్ రోడ్డు వద్ద ఆగక పోతే వెంటనే ఆ బస్ నంబర్ వచ్చేలా ఫోటో లేదా వీడియో తీసి తన 9441440843 వాట్సాప్ నంబర్ కు పంపించి వివరాలు తెలియ పర్చాలని సూచించారు. ఇలాంటి ఫోటోలు, వీడియో కు ఆర్టీసీ ఉన్నతాధికారులకు చూపించి తగు చర్యలు తీసుకునేలా తన వంతు కృషి చేస్తానని చుక్క గంగారెడ్డి ప్రకటించారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బిజెపి నాయకులు

ధర్మపురి,ప్రభాతవార్త.



ధర్మపురి పట్టణంలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను బిజెపి నాయకులు సోమవారం సందర్శించారు. వరి కొనుగోళ్ల జాప్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు గాజు భాస్కర్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే రోజులు గడుస్తున్న కూడా తూకం వేయడం లేదని అన్నారు. వరి ధాన్యంలో ఎలాంటి కోతలు విధించకుండా తూకం వేయాలని, వరి కొనుగోలు కేంద్రాలలో రైతుల సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిల్లి శ్రీనివాస్, అప్పం శ్రీనివాస్, తిర్మందాస్ సత్యనారాయణ, మధుసూదన్,రాజు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విధులను బహిష్కరించిన న్యాయవాదులు.

ధర్మపురి,ప్రభాతవార్త

.హైదరాబాదులో కాజా మొయినుద్దీన్ అనే న్యాయవాదిని గుర్తుతెలియని దుండగులు హత్య చేయడంతో, న్యాయవాది హత్యకు నిరసనగా ధర్మపురి బార్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రమేష్,రాజేష్, న్యాయవాదులు రాజేష్, శరత్, కీర్తి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనం ప్రారంభించిన మంత్రి

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గారం మండలం గంగాపూర్ గ్రామంలో ఎన్.ఆర్.జి. ఈ ఎస్ నిధుల ద్వారా రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మహిళా సంఘ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.మంత్రి మాట్లాడుతూ, జిల్లాలోనే మొట్టమొదటి మహిళా సంఘ భవనం ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. మహిళా సంఘాలు గ్రామీణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇలాంటి భవనాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు, అధికారులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి వివోఏల నిరవధిక సమ్మె

గంభీరావుపేట, ప్రభాతవార్త:

సమస్యల పరిష్కార సాధనలో గంభీరావుపేట మండలంలోని వివోఏ లు మంగళవారం నుండి నిరవధిక సమ్మె పాటించనున్నాయి. డిమాండ్లతో కూడిన సమ్మె నోటీస్ ను సోమవారం తహసిల్దార్ మారుతి రెడ్డి, పోలీస్ స్టేషన్ లోని సిబ్బందికి అందజేశారు. వివోఏ లకు కనీస వేతనము 20 వేలు కల్పించాలని, హెచ్ఆర్ పాలసీ, రెండు లక్షల ఆరోగ్య బీమా, సెర్పు ఉద్యోగులుగా గుర్తింపు, వివో ఏలను సీసీలుగా పదోన్నతి, ట్యాబ్ సౌకర్యము తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు. నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ప్రకటించారు. సమ్మె నోటీస్ అందజేసిన వారిలో మండలానికి చెందిన పలువురు సీసీలు వివోఏలు పాల్గొన్నారు



## ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన సర్పంచ్

ఎండపల్లి ప్రభాతవార్త



ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో గ్రామ క్రీడాకారులు, గ్రామస్తులు సోమవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో క్రీడా పోటీలు నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు. ఈ క్రీడల ద్వారా మానసిక, శారీరక దృఢత్వంతో పాటు మంచి స్నేహభావం పెరుగుతుందని, అలాగే సామాజిక సేవా భావాలు అలవడతాయని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి విజేతకు 5000 రూపాయలు మరియు రెండో విజేతలకు 3000 రూపాయలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రావు,వార్డు సభ్యులు, శ్యామల స్వప్న, రమేష్, రవి, రాయమల్లు, బక్కయ్య,యాదగిరి, మాజీ సర్పంచ్ రాజేశం, మాజీ ఉప సర్పంచ్ భూమయ్య,గ్రామ క్రీడాకారులు, , గ్రామస్తులు పాల్గొన్నారు

# కేంద్రం అసమర్థత తోనే ధాన్యం కొనుగోలులో జాప్యం

**బిజెపి పాలనలో రైతులు ప్రజలు తీవ్ర అవస్థలు**

**పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి**

**బీజేపీపై కేటీఆర్, హరీష్ రావు, జీవన్ రెడ్డిలు ఎందుకు మాట్లాడంలేదు..?**

**ధాన్యం, మక్కజోన్నల కొనుగోలుపై కేంద్రం ఎందుకు స్పందించడం లేదు.. ?**

**జగిత్యాల జిల్లా కేంద్రంలో పెట్రోల్ డీజిల్ ధర పెంపుపై నిరసన**

**కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

కేంద్ర ప్రభుత్వం అసమ్మర్థతతోనే ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుకేంద్ర ప్రభుత్వంపెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తు జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి తహసీల్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడి పాలిట శాపంగా మారాయని మంత్రి అడ్లూరి అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయాలు చేయడం తప్ప పేద ప్రజల సంక్షేమం ఏనాడు పట్టించుకోవడంలేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి మోడి పెట్రోల్, డీజిల్ ధరల విషయం మాట్లాడలేదని అన్నారు. ఇటీవల జరిగిన తమిళనాడు, కేరళ మరియు పశ్చిమబెంగాల్ ఎన్నికల పూర్తి అయిన తరువాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారని మంత్రి ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం దేశ ప్రజలు ఎవ్వరు విలాసవంతాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చిందని దీని అర్థం మన దేశ ఆర్థిక వ్యవస్థ అస్థవ్యస్తంగా మారిందని భావించవచ్చని మంత్రి అడ్లూరి అన్నారు. రూపాయి విలువ రోజు రోజుకు పడిపోతున్న మోడి మాత్రం నిద్ర లేవడం లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగాఉన్న బీఆర్ఎస్ పార్టీ నరేంద్ర మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట మాట్లాడం లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు, జీవన్రెడ్డిలు ఎందుకు బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడం లేదని మంత్రి ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు బండి భగీరథ్ అంశంపై ఎందుకు బీఆర్ఎస్ నాయకులు నోరు మెదపడం లేదని మంత్రి అడ్లూరి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండు ఒక్కటేనని మంత్రి అడ్లూరి అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి పెట్రోల్, డీజిల్ ధరల పెంపు మీద ఉన్న దృష్టి ధాన్యం కొనుగోలు, మక్కల కొనుగోలుపై లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు. రైతుల వద్ద నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పంటల వడ్లు కొనుగోలు చేస్తే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోఉన్న ఎఫ్ సీ ఐ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి బియ్యం సేకరించడం లేదని మంత్రి అడ్లూరి అన్నారు.

జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మిగిలిన లక్ష 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు తగ్గించాలని రాష్ట్రంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన మక్కలతో పాటు ఎఫ్ సీ ఐ ద్వార బియ్యం సేకరించాలని మంత్రి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూడాలర్ తో రూపాయి మారకం విలువ తగ్గింది..భారత రూపాయి పతనంకేంద్ర ప్రభుత్వం మత రాజకీయాలు తో పబ్బం గడపవద్దు కేంద్ర ప్రభుత్వం అనుబంధ ఆంధ్ర ప్రదేశ్ లో కూడా కేంద్రం ఎఫ్సీఐ మొక్కజొన్న కొనడం లేదు..జిల్లా లో ఇప్పటి వరకు 86 కోట్ల మక్కలు కొన్నాం..

గత 3 పంటల నుండి దొడ్డు వడ్లు ఎఫ్సీఐ ద్వారా కేంద్రం తీసుకోలేదు..వరి కి 2389 మద్దతు ధర ప్రకటించిన కేంద్రం ఎఫ్ సి ఐ కొనుగోలు చేయకపోవడం తో రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై ద్వారా కొనడం వల్ల నష్టాల్లో కూరుకుపోయింది.డీజిల్ పెట్రోల్ పెంపుతో రాష్ట్రం పై పన్నుల భారం మోపుతున్న కేంద్రంకేసీఆర్ ను దశాబ్ద కాలం అన్ని రకాలుగా విమర్శించిన సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి ఇప్పుడు కేసీఆర్ దేవుడు అంటున్నారు..ప్రజలు నవ్వుకుంటున్నారు అని అన్నారు వెజ్ నాన్ వెజ్ మార్కెట్ విషయం లో అనవసర రాద్ధాంతం చేస్తున్నారు అవగాహన లేక మాట్లాడుతున్నారు కావాలని రైతులను రెచ్చగొడుతున్నారు.కనీసం కేంద్రం పై ఒక్క విమర్శ కూడా చేయటం లేదు అని అన్నారు.ధాన్యం అవసరాల కోసం నూతన గోదాం లను ప్రభుత్వం కేటాయిస్తుంది అని అన్నారు.గతంలో ఎన్నడూలేని విధంగా గతం కన్నా అధికముగా ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.కేంద్రంలో బిజెపి పరిపాలన అసమర్థంగా ఉన్నదని ఎఫ్సీఐ బియ్యం తరలింపులో కేంద్ర నిరక్ష్యం చేయడంతోనే ధాన్యం కొనుగోలలో తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు అంతేకాకుండా కేంద్రం ధరలు నియంత్రించడంలో విఫలమైందని పెట్రోలు డీజిల్ ధరలు పెరగడం వంట గ్యాస్ కొరత బిజెపి నిరక్ష్య పరిపాలన దీనికి నిదర్శనం అని పేర్కొన్నారుఈకార్యక్రమంలో రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య, జగిత్యాల మున్సిపాల్ చైర్మన్ సమిండ్ల వాణితో పాటు జగిత్యాల జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# 80 శాతం మొక్కజొన్న కొనుగోలు పూర్తిచివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం.

**.రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు..**

**కలెక్టర్ చిత్ర మిశ్రా**

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని, ఇప్పటివరకు 80 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. మరో వారం రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు ఏడు కేంద్రాల ద్వారా 560 మంది రైతుల నుంచి రెండు లక్షల 10 వేల క్వింటాళ్ల



మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు తెలిపారు. మరో లక్ష క్వింటాళ్ల వరకు మొక్కజొన్న కొనుగోళ్లకు వచ్చే అవకాశం ఉందని వివరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. జిల్లాలో గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మార్క్ఫెడ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొనుగోళ్లను ప్రశాంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.కరీంనగర్ మార్కెట్ యార్డులో ఇప్పటివరకు 18 వేల క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు తెలిపారు. కేవలం 20 రోజుల్లోనే 36 వేల బ్యాగులను కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.మే 31 నాటికి జిల్లాలో మొక్కజొన్న కొనుగోళ్లను 100 శాతం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కొనుగోలు చేసిన మొక్కజొన్నను గోదాముల్లో భద్రపరుస్తూ, రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.జిల్లాలోని ఏడు కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, చివరి గింజ వరకు మొక్కజొన్న కొనుగోలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు చేసిన మొక్కజొన్నను భద్రపరిచేందుకు తగినంత స్టోరేజ్ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చేయవలసిన అవసరం లేదన్నారు. ప్రతిరోజు 15 వేల క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు.

# గర్భిణులకు అనీమియా స్క్రీనింగ్

**-- విమెన్ వీక్ వేడుకలు ప్రారంభం....**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

ప్రజా పాలన - ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా పట్టణంలో విమెన్ వీక్ (మహిళా వారోత్సవాలు) ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా సోమవారం హుజురాబాద్ సివిల్ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అనీమియా (రక్తహీనత) స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని ముఖ్య అతిథిగా హాజరై, దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.... గర్భిణీ మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా రక్తహీనత బారిన పడకుండా ఐరన్ (ఇనుము) అధికంగా ఉండే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. రక్తహీనతను నివారించడంపై అవగాహన కల్పించేందుకు అంగన్వాడీ కేంద్రంలో బెల్లంతో చేసే వంటల పోటీలను నిర్వహించారు. ఐరన్ సమృద్ధిగా లభించే బెల్లంతో అంగన్వాడీ టీచర్లు చేసిన రకరకాల వంటకాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ పోటీల కార్యక్రమానికి చైర్పర్సన్ రొంటాల సుహాసినితో పాటు కౌన్సిలర్లు సొల్లు సునీత, కోయల్కార్ భారతి, తాళ్లపల్లి రమేష్, ఖాలిక్ హుస్సేన్, కోఆప్షన్ సభ్యులు ఎండి. అలీమ్, ఆలేటి సుశీల తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై వంటకాలను పరిశీలించి, విజేతలను అభినందించారు. ఈ సేవా, అవగాహన కార్యక్రమంలో సివిల్ ఆసుపత్రి సూపరిండెంట్ డా. నారాయణ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. శ్రవణ్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, సీడీపీఓ సుగుణ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమ్య, ఐసీపీఎస్ రమేష్, ఎంఎల్హెచ్పీ డా. జరీనా, పెద్ద సంఖ్యలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త*

:ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పలు ఫిర్యాదులను పరిశీలించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై న్యాయపరంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, విచారణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులను స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించడం జరుగుతోందన్నారు.



# పత్తికుంటపల్లెలో ప్రకృతి కన్నెర్ర



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని పత్తికుంటపల్లె, గాలిపెల్లి, రేపాక తదితర గ్రామాల్లో సోమవారం సాయంత్రం ప్రకృతి కన్నెర్ర జేసింది. గాలి వాన బీభత్సం ప్రజలను భయాందోళనలకు గురిచేసింది. భారీ వర్షం ఈదురుగాలులతో చెట్లు నేలకొరిగి, పలు ఇళ్లకు నష్టం కలిగించింది. పత్తికుంట పల్లె గ్రామానికి చెందిన ఐరుమల్ల ఆంజనేయులు రేకుల ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. అంతే కాకుండా ట్రాక్టర్ పై వెళ్తున్న అదే గ్రామానికి చెందిన చింతలపెల్లి సత్యారెడ్డిపై చెట్టు విరిగి పడటముతో తీవ్ర గాయాల పాలయ్యాడు. విద్యుత్ స్తంభాలు విరిగి పడటముతో కరెంట్ సరఫరా లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. పంట పొలాలు దెబ్బతినడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రములో ఉన్న వరి ధాన్యం తడిసి ముద్దయింది. గాలిపెల్లి గ్రామానికి చెందిన మంత్రి రాయమల్లు కు చెందిన ట్రాక్టర్ పై చెట్టు కూలడముతో ధ్వంసమైంది. విద్యుత్ స్థంబాలు విరిగి పడ్డాయి. అధికారులు పరిస్థితిని పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు

# వల్లంపట్లలో మహిళా వారోత్సవాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వల్లంపట్ల అంగన్వాడీ మూడవ కేంద్రములో సోమవారం మహిళా వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానికంగా లభ్యమయ్యే తక్కువ ఖర్చుతో కూడిన పౌష్టికాహార పదార్థాలు, మిల్లెట్ ఆధారిత ఆహారపదార్థాలను ఉపాధ్యాయురాలు దొడ్ల రేఖ ప్రదర్శనకు ఏర్పాటు చేశారు. అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వంటకాల తయారీ గూర్చి వివరించారు. గర్భిణులకు గర్భధారణ సమయంలో తీసుకోవాల్సి న పౌష్టికాహారం, రక్తహీనత నివారణ, సమతుల్య ఆహారం, ఆహార వైవిధ్యం మరియు జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య శాఖ సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు ఏ ఎన్ సీ చెకప్ మరియు ఎనీమియా పరీక్షల గూర్చి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఆశా కార్యకర్త మల్లమారి రేణుక, ఏ ఎల్ ఎం ఎస్ కమిటీ సభ్యులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో పర్యటించిన హిమాన్షు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: సిరిసిల్ల పట్టణంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ తనయుడు హిమనీష్ సోమవారం చేనేత వస్త్రాలను పరిశీలించారు. చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ నేసిన జి20 లోగో, కేటీఆర్ ఫోటో నేసిన వస్త్రాలను పరిశీలించారు.



# లారీని ఢీకొన్న కారు.. ఇద్దరు మృతి

## ఒకరికి గాయాలు

మోతె, మే 25 ప్రభాత వార్త



...మండల పరిధిలోని రాఘవపురం స్టేజి వద్ద సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం ద్వారకానగర్‌కు చెందిన రామ్ శెట్టి వెంకట కిషోర్, రామ్ శెట్టి వెంకటరమణ (63), రామ్ శెట్టి వెంకాయమ్మ (70) హైదరాబాద్ నుంచి కారులో ఖమ్మం వెళ్తున్నారు. ఈ క్రమంలో [illegible] పురం క్రాస్ రోడ్ సమీపంలో ముందుగా వెళ్తున్న లారీని వారి కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటరమణ అక్కడికక్కడే మృతి చెందగా, వెంకాయమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. ప్రమాదంలో రామ్ శెట్టి వెంకట కిషోర్ గాయపడినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. రామ్ శెట్టి వెంకట కిషోర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు

# వడదెబ్బ తగిలి ఆర్టీసీ కండక్టర్ మృతి

మే 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



వడదెబ్బ తగిలి పరకాల డిపోకు చెందిన ఆర్టీసీ కండక్టర్ బి. శంకర్ మృతి చెందినట్లు ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.హెచ్. రామచందర్ స్థానిక ప్రభాతవార్త కు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే పరకాల డిపోకు చెందిన కండక్టర్ బి. శంకర్ సోమవారం ఉదయం భద్రాచలం డ్యూటీ కి వెళ్లి తిరిగి వచ్చుచుండగా వడదెబ్బ తగిలి కొత్తగూడెం ఎక్స్ రోడ్ వద్ద మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాల సమయంలో కుప్పకూలి బస్సులో పడిపోవడంతో వెంటనే స్థానిక ప్రభుత్వ హాస్పటల్ కు చేర్చడమైంది. చికిత్స జరుగుతుండగానే చనిపోవడం జరిగిందని సి.హెచ్.రామచందర్ తెలియజేశారు. కండక్టర్ బి. శంకర్ పర్కాల డిపోలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో సెక్రటరీగాను, రీజినల్ ట్రెజరర్ గాను పనిచేస్తున్నాడని, శంకర్ మృతి తమ యూనియన్ కి తీరని లోటు అని, అందరికీ మంచి చేసే శంకర్ విధులు నిర్వహిస్తూ అకాల మృతి చెందడం ఆర్టీసీ కార్మికులందరినీ శోకసముద్రంలో ముంచిందని, వారి కుటుంబానికి తమ యూనియన్ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని సి.హెచ్. రామ్ చందర్ తో పాటు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు ఉపేంద్ర చారి, టి ఎల్లయ్య, బొడ్డు బాబురావు, ఎన్ శ్రీనివాస్, కుమార్, కృష్ణమూర్తి, వై శ్రీనివాస్ లతోపాటు రీజియన్ లోని అన్ని డిపోల ఎస్ డబ్ల్యూ ఎఫ్ కమిటీల నాయకులు శంకరన్న కుటుంబానికి జిల్లా కమిటీ అండదండలు ఉంటాయని, శంకరన్న కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేస్తూ శంకర్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ శంకరన్నకు విప్లవాభివందనాలు తెలియజేస్తున్నామని అన్నారు. వారితోపాటు రీజియన్ లోని వివిధ సంఘాల నాయకులైన సిహెచ్ జితేందర్ రెడ్డి, ఎస్ కె వై పాషా ఎం ఎస్ రావు, ఆర్ వి గోపాల్, ఎం శ్రీనివాస్, సిహెచ్ యాకస్వామి, జి.ఎస్ పాణి చొల్లేటి కిరణ్ తదితరులు శంకర్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

# కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మృతి

బీబీనగర్, మే 25 ప్రభాతవార్త:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు కొమ్మిడి కోదండ రామ్ రెడ్డి కుమారుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి సోమవారం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని మలక్ పేట్ సగృహంలో మృతి చెందారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్, బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ బాధ్యతలు నిర్వహించారు నిర్వహించారు. గ్రామంలో ప్రభాకర్ రెడ్డి కి మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి, ఆయన మృతి పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గుమరలలోటని అన్నారు

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



బీబీనగర్, మే 25 ప్రభాతవార్త:

దివ్యాంగుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా సోమవారం గ్రామంలోని దివ్యాంగులను, దివ్యాంగుల సంఘాలను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ఆత్మగౌరవంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిలివేరు కవిత మహేష్, వార్డ్ సభ్యులు తోర్పునూరి రవి గౌడ్, పొట్ట మంగమ్మ, కార్యదర్శి రాణి, మహిళా సంఘం అధ్యక్షురాలు కావటి వరమ్మ, కొమ్ము స్వప్న, వివికే పుష్ప, సుమలత మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బీరప్ప ఆలయంలో నేతల ప్రత్యేక పూజలు

బీబీనగర్, మే 25 ప్రభాతవార్త:

మండల పరిధిలోని లక్ష్మి దేవిగూడెం గ్రామంలో సోమవారం శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల శ్యామ్ గౌడ్ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి దేవిగూడెం సర్పంచ్ కొక్కలగొండ బాను సుధాకర్, ఉపసర్పంచ్ జెల్లల మహిపాల్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, రాఘవాపురం సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, కొక్కలగొండ బాలయ్య, దొడ్డ బిక్షపతి, కొక్కలగొండ యాదగిరి, సోమ ముత్యాలు, సోమ గోపాల్, సామల ప్రవీణ్ రెడ్డి, కాసుల రఘునందన్, పల్లా భాస్కర్ రెడ్డి, ఎండి మొయిన్, కాసుల అజయ్ గౌడ్, వార్డ్ సభ్యులు, కురుమ సోదరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# భీమన్న సేవలో కెటిఆర్ తనయుడు హిమాన్ష్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన భీమన్నను సోమవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తనయుడు హిమాన్ష్ దర్శించుకున్నారు. వేములవాడకు చేరుకున్న హిమాన్ష్‌కు టిఆర్ఎస్ నాయకులు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం వేదోక్త ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గుర్తు తెలియని మహిళ మృతి

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. మృతురాలి వయస్సు 25 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పట్టణ సిఐ తెలిపారు. ప్రాథమిక విచారణలో ఎండ తీవ్రత కారణంగా మృతి చెందినట్లు భావిస్తున్నామని పేర్కొన్నారు. మృతురాలు గురించి ఎవరైనా సమాచారం తెలిసిన వారు ఉంటే వెంటనే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని, లేకపోతే 8712656413 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

# రైతుల సమస్యలను గాలికొదిలేసి

# అధికార, ప్రతిపక్షాలు స్వార్థ రాజకీయాలు చేస్తున్నాయి

**ఈ నెల 27న పెద్దపల్లి జిల్లాలో బీజేపీ**

**"రైతు గోస బీజేపీ భరోస్తా బస్సు యాత్ర**



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో వడ్లు, మక్కా కొనుగోళ్లలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, ఇక్కడి అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులు మాత్రం వాటిని పట్టించుకోకుండా పరస్పర విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మండిపడ్డారు. సోమవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన బీజేపీ నాయకులు, అక్కడ ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యాన్ని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే విజయరమణరావు, మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికొట్టేసి ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆధ్వర్యంలో తలపెట్టిన "రైతు గోస బీజేపీ భరోసా" బస్సు యాత్ర ఈ నెల 27న పెద్దపల్లి జిల్లాలోని కాటారం, మంథని, పెద్దపల్లి ప్రాంతాల్లో కొనసాగుతుందని వారు వెల్లడించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సదుపాయాలు కూడా కల్పించలేదని, గన్నీ సంచులు, తాడులు, హమాలీలు అందుబాటులో లేరని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించిన తర్వాత నాణ్యత పేరుతో తిరస్కరిస్తున్నారని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించిన బీజేపీ నేతలు, ప్రస్తుత ఎమ్మెల్యే విజయరమణరావు పాలనలో కూడా కమిషన్లు, మైనింగ్ మాఫియా, బ్లాక్‌మెయిల్ రాజకీయాలు పెరిగాయని విమర్శించారు. గొట్టిముక్కుల సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల మధ్య సిండికేట్ రాజకీయాలు నడుస్తున్నాయని, మిల్లర్లతో కుమ్మక్కై రైతుల కష్టార్జితాన్ని దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సొదరి మహేందర్, జిల్లా కార్యదర్శి శివగారి సతీష్, పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ బ్యాంక్ కోసం వైన్స్‌లో విధ్వంసం.

.ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో ఉన్న దుర్గా వైన్స్‌లో అర్ధరాత్రి ఓ వ్యక్తి చొరబడి ఫర్నిచర్‌ను ధ్వంసం చేశాడు. గత హత్య కేసు నిందితుడు పొయిల రాజు మద్యం సేవించే సమయంలో తన పవర్ బ్యాంక్ పోగొట్టుకోవడంతో ఆగ్రహానికి గురై ఈ ఘటనకు పాల్పడ్డాడు. కుర్చీలు, టేబుళ్లు ధ్వంసం చేయడంతో పాటు అగ్ని ప్రమాదం కూడా చోటుచేసుకుంది. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకున్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు రాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఘటనలో సుమారు రూ.4 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం.

# ప్రొఫెసర్ మల్లేష్ గౌడ్‌కు ఘన నివాళి..



ఎన్టీపీసీ,ప్రభాతవార్త:

ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్‌లో స్వర్గీయ ప్రొఫెసర్ తిరకాల మల్లేష్ గౌడ్ 5వ వర్ధంతిని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని 32వ డివిజన్ కార్పొరేటర్ తోట మమత కుమారస్వామి, అనిల్ రావు ప్రారంభించారు. మహనీయుల సేవలను సమాజ సేవ ద్వారా చిరస్థాయిగా నిలబెట్టవచ్చని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరకాల రాజేశ్వరి, హర్షిత, హారిక, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణా శిబిరం క్రీడా నైపుణ్యానికి బాసట: జీఎం లు



రామగిరి ప్రభాతవార్త

వేసవి క్రీడా శిక్షణా శిబిరం క్రీడా నైపుణ్యానికి బాసట అని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. గత 25 రోజులుగా రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించబడుతున్న ఉచిత వేసవి శిక్షణ శిబిర సోమవారం ముగింపు కార్యక్రమానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన క్రీడాకారులకు, ఔత్సాహిక క్రీడాకారులందరికి క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరంలో సెలవులలో బాల బాలికలకు 25 రోజుల పాటు క్రీడా అంశాల మీద శిక్షణ శిబిర నిర్వహించడం ద్వారా వారిలో మానసిక పరిపక్వతకు ఎదుగుదలకు, జీవితంలో సాధించాలనే తపన పట్టుదల పెరగడమే కాకుండా వివిధ క్రీడాంశాలలో ఆసక్తి కనబర్చి ప్రతి ఒక్కరిలో గెలుపొందాలనే ఆకాంక్ష , పోటీతత్వం, తపన క్రమ శిక్షణ అలవర్చుతుందని తెలిపారు. గతంలో వేసవి సెలవులలో వివిధ ఊర్లకు, గ్రామాలకు వెళ్లడం అక్కడ కొత్త కొత్త విషయములు తెలుసుకోవడం సరదాగా గడపడం జరిగేదని కాని నేటి సమాజంలో ఇప్పుడున్న వాతవరణంలో సెల్ ఫోన్, టివిలు చూడటం వలన పిల్లలలో క్రీడలపై ఆసక్తి తగ్గి మానసికంగా తమా విలువైన జీవితాన్ని ఎంతో కోల్పోతున్నరని కావున ఎదిగే పిల్లలు తమ సమయం కొంత క్రీడలపై ఆసక్తి కనబర్చడం వలన అవి మన భావి భారత జీవితానికి బాటలు వేయటకు ఎంతో దోహదపడగలవని తెలిపారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో ఫుట్ బాల్, వాలి బాల్, హాకీ, విలువిద్య తదితర క్రీడాంశాలములలో శిక్షకుల చేత 90 మందికి శిక్షణ ఇప్పించడము జరిగినదని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, క్రీడల సమన్వయకర్త జవ్వాజి అంజి, క్రీడాకారులు శిక్షకులు ముఖేష్ కుమార్, రవి, రాహుల్, తో పాటు ఇతర విభాగాల అధికారులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య

# రాకుండా ముందస్తు చర్యలు



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పట్టణ ప్రజలకు వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా వార్డుల్లో నిరంతరం లీకేజీ పనులను పూర్తి చేస్తున్నట్లు పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య తెలిపారు. సోమవారం పట్టణంలోని 21వ వార్డు శాంతినగర్‌లో జరుగుతున్న తాగునీటి పైప్‌లైన్ లీకేజీ పనులను ఆయన సందర్శించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం 23వ వార్డులో దెబ్బతిన్న డ్రైనేజీ కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పట్టణంలోని అన్ని వార్డులలో తాగునీటి సరఫరాను మెరుగుపరచేందుకు వాటర్ సప్లై సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ లీకేజీలను అరికడుతున్నారని చెప్పారు. కౌన్సిలర్ విన్నపం మేరకు 23వ వార్డులో దెబ్బతిన్న మురికికాలువను చూశామని, స్థానిక ప్రజలతో చర్చించి త్వరలోనే అక్కడ కొత్త మురికికాలువ నిర్మాణ పనులు చేపడతామని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో వార్డు కౌన్సిలర్ జడల సురేందర్, మున్సిపల్ అధికారులు కుమార్, అనిల్ కుమార్, రామ్మోహన్ రెడ్డి, జయరాజ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను వినియోగించుకోవాలి



రామగిరి ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ ఆకుల సంజీవరావు అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు,మేట్ లతో ఉపాధి హామీ అన్ని పారామీటర్స్ లపై మరియు ఇందిరమ్మ ఇండ్ల పై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. జాబ్ కార్డ్స్ కలిగిన ప్రతీ ఒక్కరూ ఉపాధి హామీ పనులను వినియోగించు కోవాలని, జల సంచయ్ జన్ భాగీరతి కార్యక్రమం లో భాగముగా మండలం లోని వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ ఫొటోస్ జె ఎస్ ఎల్ బి పోర్టల్ లో అప్లోడ్ చేయాలనీ మరియు గ్రామ పంచాయతీ వారీగా జూన్ 2 న గృహప్రవేశం చేసే ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన లిస్ట్ ప్రిపేర్ చేయాలనీ ఆదేశించారు.ఈ సమావేశం లో సూపరిండెంట్ దేవరకొండ ఉమేష్, ఈసీ, టిఏ లు అఖిల, సుప్రియ మరియు సత్యం, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు

# రత్నపూర్ లో వృద్ధుడు మృతి

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంలోని రత్నపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల సమీపంలో సోమవారం సాగర్ల నర్సయ్య (70) అనే వృద్ధుడు మృతి చెందిన ఘటన కలకలం చోటుచేసుకుంది. , మృతుడు రత్నపూర్ గ్రామానికి చెందినవాడు కాగా, ముత్తారం మండలం కేశనపల్లిలో తన కుమార్తె వద్ద నివసించేవాడు.ఇటీవల కుమార్తె మృతి చెందడంతో కొద్ది రోజుల క్రితం తిరిగి రత్నపూర్‌కు వచ్చాడు. గ్రామంలో తెలిసిన వారు అన్నం పెడితే తింటూ జీవనం సాగిస్తున్న నర్సయ్య, ఇటీవలి తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బకు గురై అస్వస్థతకు లోనై మృతి చెందడా లేదా ఇతర కారణాల వల్ల మృతి చెందడా అని విచారణ చేపట్టాలని సాగర్ల తిరుపతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

# కాంగ్రెస్ హయాంలోనే రైతులకు రక్షణ

## గత పాలకుల నిర్లక్ష్యంతోనే గోదాముల కొరత

### రూ.14 కోట్ల 38 లక్షల నిధులతో 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణానికి శంకుస్థాపన



పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ హయాంలోనే రైతులకు రక్షణ అని,.. గత పాలకుల నిర్లక్ష్యంతోనే గోదాముల కొరత ఏర్పడిందని, పెద్దపల్లి నియోజకవర్గం ప్రతినిత్యం రైతు సంక్షేమం కోసమే పాటుపడుతున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. సోమవారం ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో రూ. 14 కోట్ల 38 లక్షల నిధులతో 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావుతో కలిసి ఆయన శంకుస్థాపన చేసి, భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో సరైన గోదాములు లేక రైతులు ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గిడ్డంగుల చైర్మన్ తోడ్పాటుతో ఈ భారీ గోదామును నిర్మిస్తున్నామని తెలిపారు. త్వరలోనే నాబార్డు సహకారంతో ఇదే గ్రామంలో మరో 14 వేల మెట్రిక్ టన్నుల గోదాముకు కూడా శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా వరి పండేది పెద్దపల్లి నియోజకవర్గంలోనే అని, సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన బోనస్ నిధుల్లో మన నియోజకవర్గ రైతులకు 88 కోట్ల రూపాయల బోనస్ లభించిందని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుల మార్గదర్శకత్వంలో రైతులకు పంట మార్పిడిపై అవగాహన కల్పిస్తున్నామని, ఇందులో భాగంగానే నియోజకవర్గంలో 25 వేల ఎకరాల్లో మొక్కజొన్నలు సాగు చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో మార్క్ ఫెడ్ ద్వారా మక్కలు కొన్న దాఖలాలు లేవని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం క్వింటాకు రూ. 2400 చొప్పున కొనుగోలు చేస్తుంటే ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదని విమర్శించారు.

రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్న బీజేపీ నాయకులు ఢిల్లీకి వెళ్లి నరేంద్ర మోడీ వద్ద రైతు గోస వినిపించాలని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం పేపర్ మీద మద్దతు ధర పెంచడం తప్ప ఒ?... రూపాయి ఇవ్వడం లేదని, మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ లాంటి డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న రాష్ట్రాల రైతులు కూడా తమ మక్కలను అమ్ముకోవడానికి తెలంగాణకే వస్తున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు స్వయంగా కేంద్రమే ఎరువులు ఇస్తుందని చెప్పినందున, ఇక్కడి బీజేపీ నాయకులు మొసలి కన్నీరు కార్చడం ఆపి కేంద్రం నుండి రాష్ట్రానికి మరిన్ని రసాయనిక ఎరువులు తీసుకురావాలని సవాల్ విసిరారు. రాబోయే రెండున్నరేళ్లలో నియోజకవర్గంలో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు నిర్మిస్తామని, రైతులు పామాయిల్ వంటి లాభసాటి పంటల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై చేసిన ఆరోపణలు ఖండించిన మండల నాయకులు.



తల్లాడ, ప్రభాతవార్త

తల్లాడ మండలంలో మొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ నివాసంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పై నిరాధారమైన ఆరోపణలు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ నాయకుడు గొడుగునూరు లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో జీఎన్ఆర్ గార్డెన్ లో విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో కాపా సుధాకర్ , కొంతమంది నాయకులు ఎమ్మెల్యేపై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఒంటెద్దు పోకడలు పోతున్నారని పాత కాంగ్రెస్ నాయకులను విస్మరిస్తున్నారని చేసిన ఆరోపణలను మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో అందరూ ముక్తకంఠంతో ఖండించారు. ఎమ్మెల్యే ఇప్పటివరకు సత్తుపల్లి నియోజకవర్గం లో పాత కాంగ్రెస్ కార్యకర్తలని గుర్తించి వారికి పదవులు ఇచ్చి వారికి తగిన గౌరవం ఇస్తున్నారని ఆ విధంగా పాత కాంగ్రెస్ నాయకులను గుర్తించిన ఎమ్మెల్యేగా రాష్ట్రంలోనే పేరు తెచ్చుకున్నారని వ నాయకులు అన్నారు ఇప్పటివరకు ఇచ్చిన పదవులన్నీ కూడా పాత కాంగ్రెస్ వారికే ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు ఇకముందు భవిష్యత్తు లో ఇచ్చే పదవులు అయినా నామినేటెడ్ పోసు ట లేనా ఎమ్మెల్యే తీసుకునే నిర్ణయాలకు తామం దరం కట్టుబడి ఉంటామని 18 మంది సర్పంచులు ఉప సర్పంచులు మండల ముఖ్య నాయకులందరూ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో పాత కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ అనేవి లేకుండా అందరినీ కలుపుకొని రాబోయే కాలంలో ఐక్యతగా కొనసాగాలని మండల నాయకులందరూ సూచించారు ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం,: గ్రామం నుండి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు తుమ్మలపల్లి రమేష్ మారెళ్ళ మల్లికార్జున్ తాళ్ల జోసెఫ్ తల్లాడ: మేజర్ పంచాయ తీ నుండి మరో జిల్లా కార్యదర్శి కేతేపల్లి భాస్కరరావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి. మాజీ సర్పంచ్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి గొడుగునూరు లక్ష్మిరెడ్డి గొడుగునూరు శ్రీనివాసరెడ్డి మాజీ జెడ్పిటిసి ముకర ప్రసాద్ మొక్క బసవయ్య రాయల రాము. మల్లారం ,: సర్పంచ్ కటి కిరణ్ కుమార్ మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీతారామయ్య ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య అంజయ్య మేడి కృష్ణ తోట మురళి ధనకొండ జగన్. అంబేద్కర్ నగర్: సర్పంచ్ మర్స కట్ల ఇందిర ఉప సర్పంచ్ మరియు జిల్లా కార్యదర్శి మర్స కట్ల బాబు గోపాల్ పేట . సర్పంచ్ తాళ్ల సుధారాణి వెంకటి రెడ్డిగూడెం: సర్పంచ్ మోదుగు తిరుమల్ రావు ఉపసర్పంచ్ పైడిపల్లి జగన్ మాజీ సర్పంచులు పైడిపల్లి కిషోర్ కాంపల్లి వంశీ బాలాపేట: పడాల రత్తయ్య పాలెపు రామారావు గొల్లగూడెం: దుండేటి వీరారెడ్డి కోడూరి రాము గుండేటి వెంకట కృష్ణారెడ్డి బిల్లుపాడు: సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి జక్కంపూడి కిషోర్ జక్కంపూడి రమేష్ పినపాక; సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు రామచంద్రపురం: సర్పంచ్ తోట రామారావు ఉపసర్పంచ్ నునావత్ వెంకటేశ్వర్లు వార్డ్ మెంబర్ రేగల రామారావు మంగాపురం: సర్పంచ్ దగ్గు దేవర నాగ నరసింహారావు ఉపసర్పంచ్ గుజ్జర్లపూడి చింటూ తెలగారం: సర్పంచ్ భూక్య కాళోజి ఉపసర్పంచ్ సిలువేరు నరసింహారావు వారాల అజయ్ మిట్టపల్లి: సర్పంచ్ పోట్రూ స్వప్న శరత్ పోట్రూ శరత్ నూతనకల్: సర్పంచ్ తేలపుట్ట శ్రీదేవి . గణేశుల రవి అడపా అనిల్ కళ్యాణ వెంకటయ్య గూడూరు :సర్పంచ్. బోడ మోనిక .దొడ్డ రామకృష్ణ రంగం బంజర: సర్పంచ్ దేవరపల్లి శ్రీను మాజీ ఎంపీటీసీ పగడాల లచ్చిరెడ్డి . ముద్దునూర్: సర్పంచ్ ఎర్రమల రామ్ మోహన రెడ్డి. ఇనపనూరి సీతయ్య కేశవాపురం: మాజీ సర్పంచ్ వడ్లమూడి వెంకటేశ్వరరావు తదితరులు లక్ష్మీపురం: సర్పంచ్ ఇనుపనూరి అచ్చమ్మ ఉప సర్పంచ్ బండి బాలసౌరి కల కుడిమ: సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు కొమ్మినేని అర్జున్ రావు మాజీ సర్పంచ్ ఆధూరి ఏసు బస్వాపురం: మాజీ సర్పంచ్ వెంకట మైబు కృష్ణారెడ్డి కుర్నవల్లి : అన్నం కోటిరెడ్డి సత్యరెడ్డి మన్సూర్ తండా : బానోత్ సౌందర్య బానోత్ కృష్ణ బానోతు బాల రామానుజవరం: నాగిరెడ్డి శీలం తదితరులు కొత్త వెంకటగిరి: సర్పంచ్ దీవెల4 వెంకటేశ్వరరావు ఉప సర్పంచ్ రామకృష్ణ చారి అంజనాపురం: కొమ్మినేని ప్రభాకర్ కొమ్మినేని విద్యాసాగర్. ఇంకా ఈవిధ గ్రామాల నుండి ముఖ్య కార్యకర్తలు గ్రామ అధ్యక్షులు మాజీ వార్డు మెంబర్లు మాజీ ఉపసర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

## గాలి వాన బీభత్సం
## గొర్రెల కాపరి లక్ష్మయ్య మృతి



ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలంలో సోమవారం మధ్యాహ్నం భారీ గాలి వాన బీభత్సం సృష్టించింది పలు గ్రామాల్లో ఇళ్లు ధ్వంసం కావడంతో పాటు చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోగా, ఒకరు మృతి చెందిన విషాద ఘటన శానగోండలో చోటుచేసుకుంది. మండలంలోని శానగొండ గ్రామ పరిధిలోని గొల్లపల్లి లో ఓజ్జా సదయ్యకు చెందిన రేకుల షెడ్డు భారీ గాలులకు కూలిపోవడంతో గొర్లను మేపటానికి వెళ్ళిన గొర్ల కాపరి వర్షం కురుస్తూ భారీ గాలులు వీస్తుండడంతో రేకుల షెడ్డు కింద ఉన్న ఒళ్ళలా లక్ష్మయ్య నాయి బ్రాహ్మణుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి అదే విధంగా రూపనారాయణపేట గ్రామానికి చెందిన రాపర్తి శంకర్ నివాస గృహం గాలి దాటికి పూర్తిగా ధ్వంసమైంది. ఆ సమయంలో కుటుంబ సభ్యులు ఇంట్లోనే ఉండగా రేకులు విరిగి పడటంతో వారి మనుమరాలికి కాలికి స్వల్ప గాయాలు అయ్యాయి. అదృష్టవశాత్తూ ప్రాణాపాయం తప్పడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. శానగొండ, పోత్కపల్లి, ఇందూర్తి గ్రామాల్లో కూడా గాలి వాన తీవ్ర ప్రభావం చూపింది. ఇందూర్తి గ్రామానికి చెందిన తోడేటి రాయమల్లు ఇంటి రేకులు పూర్తిగా ఎగిరిపోయాయి. బాయమ్మపల్లి సహా పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున చెట్లు నేలకూలడంతో పాటు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. చెట్లు రహదారులపై పడిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడగా, విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఒక్కసారిగా వచ్చిన గాలి వానతో గ్రామాల్లో భయాందోళన వాతావరణం నెలకొంది

## ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను వినియోగించుకోవాలి



రామగిరి ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను వినియోగించు కోవాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ ఆకుల సంజీవరావు అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు,మేట్ లతో ఉపాధి హామీ అన్ని పారామీటర్స్ లపై మరియు ఇందిరమ్మ ఇండ్ల పై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. జాబ్ కార్డ్స్ కలిగిన ప్రతీ ఒక్కరూ ఉపాధి హామీ పనులను వినియోగించు కోవాలని, జల సంచయ్ జన్ భాగీరతి కార్యక్రమం లో భాగముగా మండలం లోని వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ ఫొటోస్ జి ఎస్ ఎల్ బి పోర్టల్ లో అప్లోడ్ చేయాలనీ మరియు గ్రామ పంచాయతీ వారీగా జూన్ 2 న గృహప్రవేశం చేసే ఇళ్లకు సంభందించిన లిస్ట్ ప్రిపేర్ చేయాలనీ ఆదేశించారు.ఈ సమావేశం లో సూపరిండెంట్ దేవరకొండ ఉమేష్, ఈసీ, టిఏ లు అఖిల, సుప్రియ సత్యం, కార్యదర్శులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు

## యువకుని ఆత్మహత్య

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం రామకృష్ణాపూర్ (ఇప్పల్లపల్లి)కు చెందిన పోలు సురేష్ (28) అనే యువకుడు క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం సాయంత్రం పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించగా, గమనించిన కుటుంబ సభ్యులు మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సురేష్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని తండ్రి పోలు బుచ్చి రామయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముత్తారం ఎస్.ఐ ఎన్.రవికుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జీవనాధారం కోల్పోయిన గీత కార్మికులు...

## ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందజేయాలని

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు ఎంపీ అరవింద్ లేఖ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఉపాధి కోసం ఈత చెట్లపైనే ఆధారపడి జీవిస్తున్న గీత కార్మికులు, చిన్న తరహా రైతులు జగిత్యాల జిల్లాలో జరిగిన ఈత చెట్ల అగ్ని ప్రమాదం పై క్షేత్రస్థాయిలో సర్వే జరిపి బాధితులకు నష్టపరిహారం అందజేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు సోమవారం లేఖ రాశారు . సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ జిల్లాలో జరిగిన అగ్ని ప్రమాదాల వల్ల తీవ్ర సంక్షోభంలో పడ్డారు. ప్రమాదవశాత్తు వందలాది ఈత చెట్లు కాలిపోవడంతో, ఆ కుటుంబాల ఆదాయ వనరులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన, బాధితులకు తక్షణమే ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే చేస్తూ. "సంవత్సరాల పాటు కంటికి రెప్పలా కాపాడుకున్న ఈత చెట్లు క్షణాల్లో కాలిపోవడం బాధాకరం. క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేయడానికి రెవెన్యూ, ఎక్సైజ్ శాఖల అధికారులతో వెంటనే సర్వే నిర్వహించాలి. ప్రతి బాధితుడికి న్యాయం జరిగేలా చూడాలి," అని ఆయన కోరారు. రాజకీయాలకు అతీతంగా ఆదుకోవాలిప్రభుత్వం ఎటువంటి రాజకీయ వివక్ష చూపకుండా, మానవీయ దృక్పథంతో బాధితులను ఆదుకోవాలని ఎంపీ సూచించారు. "గీత వృత్తిపై ఆధారపడిన కుటుంబాలు ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయి. ఈ ప్రమాదం వారిని మరింత కుంగదీసింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్థిక సాయం ప్రకటించాలి," అని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో జాగ్రత్తలు అవసరంఅటువంటి అగ్ని ప్రమాదాలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని, ఈత వనాల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ అధికారులను ఆదేశించారు. అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన అప్రమత్తత, అవగాహన కల్పించాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉందని ఆయన పేర్కొన్నారు.

## ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గాగుల్స్, వాటర్ ఫ్లాస్క్‌లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పంపిణీ చేశారు జిల్లాలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సోమవారం స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గాగుల్స్ మరియు వాటర్ ఫ్లాస్క్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సిబ్బంది ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు మరియు జాతీయ రహదారుల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఎండ తీవ్రత కారణంగా కలిగే డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్, అలసట వంటి ఆరోగ్య సమస్యల నుండి సిబ్బందిని రక్షి ంచేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్లపై వాహన రాకపోకలను క్రమబద్ధీకరించడం మాత్రమే కాకుండా రోడ్డు ప్రమాదాల నివారణలో కూడా వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అలాంటి సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడటం పోలీస్ శాఖ బాధ్యత అని అన్నారు. అలాగే విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది తరచూ నీరు తాగుతూ శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని సూచించారు. అవసరమైతే కొద్దిసేపు నీడలో విశ్రాంతి తీసుకోవాలని, ఎండ తీవ్రతను నిరక్ష ్యం చేయవద్దని తెలిపారు. ప్రజల సేవలో ముందుండే పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలరని పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని, భవిష్యత్తులో కూడా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం, సుప్రియ మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ట్రాఫిక్ సిబ్బంది జిల్లా ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

### పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

### ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 76

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ..ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూపలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 76 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భూముల రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువల సవరణ సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా మార్కెట్ విలువల సవరణలపై నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశం సోమవారం విజయవంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి సంబంధిత అన్ని శాఖల అధికారులు హాజరై మార్కెట్ విలువల పునర్నిర్మాణంపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.41, రెవెన్యూ (రిజిస్ట్రేషన్) శాఖ, తేదీ 25042025 ప్రకారం భూ మార్కెట్ విలువల సవరణకు సంబంధించిన మార్గదర్శకాలు, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల వర్గీకరణ, వ్యవసాయ మరియు వ్యవసాయేతర భూముల విలువల నిర్ణయం, ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న ఆస్తుల ప్రత్యేక విలువల నిర్ణయం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. అదనంగా, పట్టణ ప్రాంతాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీ ప్రాంతాలలో మార్కెట్ విలువల నిర్ణయానికి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన కమిటీల బాధ్యతలు, విధానాలు మరియు స్థానిక స్థాయిలో అనుసరించాల్సిన చర్యలపై అధికారులకు అవగాహన కల్పించబడింది. జిల్లాలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ పరిధుల్లో భూముల ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను పరిశీలించి పారదర్శకంగా మరియు ప్రజలకు అనుకూలంగా మార్కెట్ విలువల సవరణ ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించబడింది. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత , ఆర్డీవోలు మధుసూదన్, నరసింహా రావు, జీవాకర్ రెడ్డి, జిల్లాలోని అందరు తహసీల్దార్లు, ఎంపిడివోలు, మునిసిపల్ కమిషనర్లు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వెంకట్రావుపేటలో పర్యావరణ ప్రదర్శనలు

భీమారం, ప్రభాతవార్త :




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జాతీయ హరితదళం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో భీమారం మండలం వెంకట్రావుపేటలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పాటలు, నృత్యాలు, నాటికలు, చిత్రలేఖన ప్రదర్శనలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, చెట్ల ప్రాధాన్యత, నీటి సంరక్షణ వంటి అంశాలను ప్రతిబింబిస్తూ విద్యార్థులు ప్రదర్శనలిచ్చారు. అనంతరం విద్యార్థులకు జాతీయ హరితదళం తరపున ప్రశంసాపత్రాలు , బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జాతీయ హరితదళం కోఆర్డినేటర్, పర్యావరణ విద్యా అంబాసిడర్ మచ్చ రాజశేఖర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీరు-విద్యుత్ పొదుపు చేయడం ద్వారా ప్రకృతిని సంరక్షి ంచవచ్చన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలను విద్యార్థులు గుర్తించి వాటి పరిష్కారానికి ముందుకు రావాలని సూచించారు. విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పల్లి స్వప్న, ఉపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి, రత్నాకర్, రాజమల్లయ్య, రాజేష్, కిషోర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సమ్మర్ క్యాంప్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని పియంశ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్డకొండ గంగాధర్ మాట్లాడుతూ పాఠశాల విద్య శాఖ జిల్లా విద్యాశాఖ ఆదేశాల ప్రకారం పాఠశాలలో 15 రోజులుగా వేసవి శిక్షణ శిబిరం ను నిష్ణాతులైన వలంటీర్ల ద్వారా విజయవంతం గా నిర్వహించామని ,ఈ శిబిరంలో 6వ తరగతి నుండి 9 వ తరగతికి చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు అల్పాహారం అందించడంతో పాటు చిత్రలేఖనం, కుట్లు, అల్లికలు, యోగ, పర్సనాలిటీ డెవలప్ మెంట్, నిత్య జీవితంలో సైన్స్ యొక్క ఉపయోగం, ఆర్ట్, క్రాఫ్ట్, చెస్, క్యారమ్స్, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం స్ఫూర్తి నింపే చిత్రాలను చూపించడం జరిగింది. ఈ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులను ప్రధానోపాధ్యాయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి. హెచ్ క్రిష్ణ మోహన్ రావు, అందె రాజేంద్ర, కస్తూరి రాజన్న, పిస్క వేణు, మోనిక, సిఆర్పి పి.గంగాధర్ లు పాల్గొన్నారు.

## బలవర్ధకమైన ఆహారం అందించాలి

కోరుట్ల, ప్రభాతవార్త : పట్టణంలోని అయ్యప్ప గుట్ట పీహెచ్సీ పరిధిలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఉమెన్స్ డే వీక్ ప్రణాళికలో గర్భిణీలకు ఎనీ మియా స్క్రీనింగ్ నిర్వహించారు. బీజే కాలనీ 2 అంగన్వాడి సెంటర్లో సెక్టార్ వారిగా గర్భిణీ, బాలింతలు, కిషోర్ బాలికలకు ఎలాంటి జంక్ ఫుడ్ పిల్లలకు తినిపించకూడదని, బలవర్ధకమైన ఆహారాన్ని అందించి అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలతో ఇంట్లో నే తయారు చేసి పెట్టాలని తల్లులకు సూచించారు. కౌన్సిలర్ చిట్యాల లక్ష్మీ నారాయణ, మెడికల్ ఆఫీసర్ స్వాతి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అనిత, భారతి ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడి టీచర్లు, ఆయా తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలి

**... రైతులకు 50 శాతం రాయితీపై జీలుగ విత్తనాల పంపిణీ..**
**వరి కొయ్యలను కాల్చొద్దు.. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణరావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



రైతులు సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు సూచించారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ సాగు పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా భూసారం పెరగడంతో పాటు రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని పేర్కొన్నారు. సుల్తానాబాద్ సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు 50 శాతం రాయితీపై జానుము, జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే విజయరమణరావుకు సింగిల్ విండో చైర్మన్, అధికారులు, స్థానిక నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పచ్చిరొట్ట సాగు ద్వారా భూసారాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. రైతులకు అందజేస్తున్న జీలుగ విత్తనాలను సాగు చేసి, పెరిగిన పంటను భూమిలో కలిపి దున్నడం ద్వారా నేల సారం మెరుగుపడుతుందని తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ ఆధునిక సాగు విధానాలను అనుసరించాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వినియోగంతో పెట్టుబడులు తగ్గడంతో పాటు దిగుబడులు పెరిగి రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. రైతులు వరి కొయ్యలను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. వరి అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి హాని కలుగుతుందని, అగ్ని ప్రమాదాలు జరిగే ప్రమాదం కూడా ఉంటుందని హెచ్చరించారు. రైతులు పర్యావరణ హిత సాగు పద్ధతులను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పన్నాల రాములు, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే దాసరి మనోహర్ రెడ్డి

**... రూ.19 కోట్ల తో సుల్తానాబాద్ అభివృద్ధి.**
**. అభివృద్ధి చేసిన వారిపై విమర్శలు సరికాదు..**
**ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలా..?.**
**. ధాన్యం కొనుగోళ్లపై చర్యలు తీసుకోండి .**
**. బీఆర్ఎస్ యూత్ నాయకులు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేసిన కృషి కీలకమని బీఆర్ఎస్ యూత్ నాయకులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో యూత్ అధ్యక్షుడు వహీద్ మాట్లాడుతూ, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన దాసరి మనోహర్ రెడ్డి హయాంలో సుల్తానాబాద్ పట్టణంలో సుమారు రూ.19 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. రూ.3 కోట్ల సీడీపీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.5 కోట్లతో 35 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు, సుల్తానాబాద్ నుంచి పలు గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం, పట్టణంలోని పలు కూడళ్లలో హైమాస్ లైట్ల ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. అదనంగా టీయూఎఫ్ఐడీసీ నిధులతో రూ.11 కోట్ల మేర వివిధ పనులు నిర్వహించారని పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణం అభివృద్ధి చెందిందంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, దాసరి మనోహర్ రెడ్డి కృషి వల్లేనని తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గాజుల అరుణ్ కుమార్ మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. రైతుల సమస్యలను ప్రశ్నిస్తే ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. అభివృద్ధి చేసిన నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. ఐకేపీ కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని తరలించేందుకు సరిపడా లారీలను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు చెల్లింపులు సకాలంలో వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 6వ వార్డు యూత్ అధ్యక్షుడు ఆరెపల్లి ప్రశాంత్, 12వ వార్డు అధ్యక్షుడు ఎం.డి. సల్మాన్, యూత్ నాయకులు చిటికెల పరమేష్, కందునూరి కిరణ్, ఎస్.కె. షకీల్ పాల్గొన్నారు.

# రైతుల గోస పట్టించుకోని మంత్రి శ్రీధర్ బాబు

**బిజెపి రైతు భరోసా యాత్రను విజయవంతం చేయండి : చల్లా**

మంథని ప్రభాతవార్త:

రైతుల సమస్యలు పట్టించుకోకుండా కమీషన్ల ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు కు రానున్న రోజుల్లో రైతులు సరైన బుద్ధి చెప్తారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా నారాయణరెడ్డి అన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. మంథని నియోజకవర్గమైన మంథనిలో రైతులు అరిగోస పడుతున్నారని వారి సమస్యను పట్టించుకోకుండా పుష్కరాల్లో జరుగుతున్న తాత్కాలిక పనుల పైన కమిషన్ల కోసం దృష్టి సారించారని ఆయన ఆరోపించారు. మంథని నియోజకవర్గంలోని రైతులు పండించిన వరి ధాన్యం క్వింటాల్కు ఆరు కిలోల చొప్పున కటింగ్ చేస్తున్నారని రైస్ మిల్లర్లు కటింగ్ పేరుతో దోపిడీ చేస్తున్న పట్టించుకోవడంలేదని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతు గోస బిజెపి భరోసా యాత్ర పేరుతో ఈనెల 27న మంథని నియోజకవర్గం లోని కాటారం, మంథని మార్కెట్ కమిటీ లో ధాన్య కొనుగోలు కేంద్రాలను బిజెపి ఎంపిలు ఎమ్మెల్యేలు సందర్శించనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రజలు రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మంత్రి శ్రీధర్ బాబు సొంత గ్రామమైన ధన్వాడ లో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం



రైతుల సమస్యల గురించి ఏనాడూ పట్టించుకోలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులే సరైన బుద్ధి చెప్తారని ఆయన పేర్కొన్నారు.

# వడదెబ్బతో ఒకరు మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా



మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన గోస్కుల గట్టయ్య52 ఈనెల 23న తన గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లి వడదెబ్బకు గురైనాడు. అదే రోజు కుటుంబ సభ్యులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు చికిత్స పొందుతూ సోమవారం గట్టయ్య మృత్యువాత పడ్డాడు. మృతునికి భార్య రమతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

# ఓటు హక్కు పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

మంథని రూరల్ ప్రభాతవార్త



: ఓటు హక్కు మనందరి బాధ్యత ఓటు హక్కు పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగే ఉండాలని దుబ్బపల్లి సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు పేర్కొన్నారు. సోమవారం మంథని మండలం దుబ్బపల్లి గ్రామంలో సర్పంచ్ కృష్ణవేణి నరేష్ రావు అధ్యక్షతన ఓటు హక్కు అవగాహన కార్యక్రమం అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణవేణి నరేష్ రావు మాట్లాడుతూ భారతదేశంలో ఓటు హక్కు అత్యంత ప్రతిష్టాత్మకమైనదని ఓటు హక్కు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటర్ కీలక బాధ్యత పోషిస్తారని, తమ ఓటు హక్కు కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుని పైన ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఎన్నికల సంఘం అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పౌరులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వివో సమైక్య భవనానికి శంకుస్థాపన



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో వివో సమైక్య భవనానికి సోమవారం శంకుస్థాపన చేశారు. వివో భవనానికి పది లక్షల రూపాయలు మంజూరు కావడంతో ఈ పనులు ప్రారంభించారు. గ్రామంలోని మహిళల సమావేశాలకు వివో సమైక్య భవనం ఎంతగానో దోహదపడుతుం దని అన్నారు. ఈ సందర్భంగా ఏపిఎం పద్మ మాట్లాడుతూ మండలంలో రత్నాపూర్, సుందిళ్ల, లొంక కేసారం గ్రామాలలో వివో సమైక్య భవనాలు మంజూరు కాగా ఒక్కొక్క భవనానికి 10 లక్షల రూపాయల చొప్పున నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే మిగతా రెండు గ్రామాలలో సమైక్య భవనాలను శంకుస్థాపన చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ, వరలక్ష్మి గ్రామ ఉపసర్పంచ్ జనగామ సదానందం, ఐకెపి సీసీ బాపు, తో పాటు వివో ఏలు, మహిళలు పాల్గొన్నారు.

# యువకుని ఆత్మహత్య

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం రామకృష్ణాపూర్ (ఇప్పల్లపల్లి)కు చెందిన పోలు సురేష్ (28) అనే యువకుడు క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం సాయంత్రం పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించగా, గమనించిన కుటుంబ సభ్యులు మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సురేష్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని తండ్రి పోలు బుచ్చి రామయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముత్తారం ఎస్.ఐ ఎన్.రవికుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పాఠ్యపుస్తకాల పంపిణీ

**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల మండల విద్యా వనరుల కేంద్రంలో జాతీయ పాఠ్య పుస్తకాల పంపిణీ చేసిన ఎంఈఓ వై రమేష్ మాట్లాడుతూ ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు పాఠ్యపుస్తకాల పంపిణీ మే 26 మంగళవారం నుండి మండలంలోని ఐదు ఉన్నత పాఠశాలలకు పుస్తకాల పంపిణీ జరుగుతుందని అన్నారు అలాగే మే 27 బుధవారం నుండి ప్రాథమికోన్నత అలాగే ప్రాథమిక పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ జరుగుతుంది కాబట్టి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తప్పకుండా మీ పాఠశాలకు సంబంధించి పుస్తకాలు తీసుకువెళ్లాలని అదేవిధంగా మండలంలోని అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు సరైన సమయంలో చేరతాయి మొదటి దశలో 85 పాఠ్య పుస్తకాలు జిల్లా కేంద్రం నుంచి తీసుకురావడం జరిగిందని ఎంఈఓ వై రమేష్ తెలిపారు